విలేకరులు కావలెను

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్: పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



టీవీ రిపోర్టర్లు కావలెను

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్‌ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 26-06-2025 | సంపుటి: 11 | సంచిక: 149 | పేజీలు: 8 | వెల: రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## ఆ రెండు అరాచకాలు దేశ ప్రజలకు కేస్ స్టడీస్: చంద్రబాబు



అమరావతి: 1975, జూన్ 25 భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన రోజని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతిలో నిర్వహించిన సంవిధాన్ హత్యా దివాస్‌లో సీఎం చంద్రబాబు పాల్గొని అనేక విషయాలపై ప్రసంగించారు. భారతదేశంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి నేటితో 50 ఏళ్లని చెప్పిన చంద్రబాబు.. ఎమర్జెన్సీని ఒక చీకటి రోజుగా అభివర్ణించారు. మంచి రోజులే కాదు, చీకటి రోజులూ గుర్తు పెట్టుకోవాలని, మంచి, చెడుకు మధ్య వ్యత్యాసం ప్రజలకు తెలియాలని ముఖ్యమంత్రి అన్నారు. అప్పట్లో ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించి దేశంలోని సామాన్య ప్రజల్ని హింసించారని చంద్రబాబు అన్నారు.ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు చెప్పిందన్న విషయాన్ని గుర్తు చేసిన చంద్రబాబు.. ఎమర్జెన్సీ తరహాలోనే ఏపీలో గత ప్రభుత్వ పాలన సాగిందన్నారు. దీంతో పవన్ కల్యాణ్, నరేంద్ర మోదీతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్రాన్ని కాపాడుకున్నామని సీఎం చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలకు పెళ్లి చేయాలంటే ఐదారు తరాలు చూస్తారని, రాజకీయ నాయకుడిని ఎన్నుకునేటప్పుడు అదే విషయాన్ని ఎందుకు పాటించరు? అని చంద్రబాబు ప్రశ్నించారు. పాలన ఎలా ఉండకూడదో ఎమర్జెన్సీ ఓ కేస్ స్టడీ అయితే, పాలకులు ఎలా ఉండకూడదో జగన్ ఓ కేస్ స్టడీ అని చంద్రబాబు చెప్పారు.చెడు పనులు చేస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారనటానికి ఎమర్జెన్సీనే ఓ ఉదాహరణ అని చంద్రబాబు అన్నారు. దాడులు, విధ్వంసం, విద్వేషంతో సాగుతున్న పాలనను అంతమొందించేందుకే తాను, పవన్ కల్యాణ్ చేతులు కలిపామని చెప్పారు. విధ్వంసం నుంచి పునర్నిర్మాణం దిశగా వేసిన తొలిడుగుకు ప్రధాని మోదీ సహకరించారని చంద్రబాబు పేర్కొన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు డా.బి.ఆర్.అంబేడ్కర్ అందించిన పదునైన ఆయుధం ఓటు హక్కని తెలిపిన చంద్రబాబు.. మంచి రోజులతోపాటు చీకటి రోజుల్నీ గుర్తుపెట్టుకుంటేనే మంచి-చెడును బేరీజు వేయగలమన్నారు. మంచి చెడుల వ్యత్యాసంపై ప్రజల్ని చైతన్య పరిచేందుకు సంవిధాన్ హత్యా దివాస్ కార్యక్రమానికి మోదీ శ్రీకారం చుట్టారని వెల్లడించారు.దేశ చరిత్రలో అతిపెద్ద చీకటి దినం జూన్ 25 ఎమర్జెన్సీ విధించిన రోజని చెప్పిన ముఖ్యమంత్రి.. నాడు ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్య హక్కుల్ని కాలరాశారని మండిపడ్డారు. రాజ్యాంగ మూలాలను మర్చిపోకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని హితవు పలికారు. నాడు ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని ఇందిరాగాంధీ కూలదోస్తే, తిరిగి గద్దెనెక్కటం ప్రజాస్వామ్య విజయమని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఎమర్జెన్సీ బాధలు అనుభవాలపై పుస్తకం

### ఎక్స్ వేదికగా వెల్లడించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,జూన్25: దేశంలో ఎమర్జెన్సీ విధించి జూన్ 25తో 50 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆనాడు ఎదురైన పరిస్థితులు, ఇబ్బందులపై 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో ప్రత్యేక పుస్తకాన్ని తీసుకొస్తున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా మోడీ వెల్లడించారు. అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు తాను ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా ఉన్నట్లు తెలిపారు. ఆ సమయంలో తన ప్రయాణం ఎలా సాగిందో డైరీలో ఉందని చెప్పుకొచ్చారు. ఎమర్జెన్సీ కాలంలో చాలామందికి అనుభవాలు ఉన్నాయని.. ఎన్నో కుటుంబాలు బాధపడ్డాయని గుర్తుచేశారు. ఆనాటి పరిస్థితుల్ని యువతకు అవగాహన కల్పించాలని కోరారు. చీకటి రోజులను సోషల్ మీడియా ద్వారా పంచుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో 1975 నుంచి 1977 వరకు చీకటి రోజులుగా మోడీ అభివర్ణించారు. ఆనాటి పరిస్థితులపై మోడీ తొలి రాజకీయ జీవితంపై బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ 'ది ఎమర్జెన్సీ డైరీస్-ఇయర్స్ దట్ ఫోర్జ్‌డ్ ఎ లీడర్' పేరుతో కొత్త పుస్తకాన్ని ఆవిష్కరించింది. మోడీ వ్యక్తిగత జీవితం..రాజకీయ ప్రస్థానం..రాజకీయ నిరంకుశత్వాన్ని ప్రతిఘటించడంలో.. ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో మోడీ పాత్ర ఏంటన్న విషయాలు ఈ పుస్తకంలో పొందిపరిచారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయంలో ఎమర్జెన్సీని ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా మోడీ ఎలా ఎదుర్కొన్నారో.. వాటి గురించి వివరణాత్మకంగా పుస్తకంలో ఉన్నాయని బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ వెల్లడించింది. ఇక మోడీతో సన్నిహితంగా మెలిగిన వ్యక్తుల అభిప్రాయాలను కూడా ఇందులో పొందిపరిచారు. దేశంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి గురించి ఇలా పుస్తకం ముద్రించడం మొదటి ప్రయత్నంగా పేర్కొంది.

## ఇకపై ప్రతిరోజూ ప్రజలు, కార్యకర్తలతో మాట్లాడి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం

### కూటమి ప్రభుత్వ విజయాలను జులై 2నుంచి ఇంటింటికీ తీసుకెళ్లండి

### కూటమిలో మనది పెద్దన్న పాత్ర... సమన్వయంతో ముందుకు సాగాలి

### ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషిచేయండి

### మచిలీపట్నం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్

మచిలీపట్నం:ఇకపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, నేను ప్రతిరోజు 5గురు ప్రజలు, 5గురు కార్యకర్తలతో మాట్లాడి ప్రభుత్వ కార్యక్రమాల అమలుతీరు, పార్టీ అంతర్గత సమస్యలపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం, కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి, పార్టీ కోసం కష్టపడిన ఏ ఒక్క కార్యకర్తను విస్మరించేది లేదు, తప్పనిసరి వారి సేవలను గుర్తిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... గత ఎన్నికలకు ముందు బాబు సూపర్ ? 6, బాబు ష్యూరిటీ ? భవిష్యత్తుకు గ్యారంటీ, ఎన్నికల తర్వాత మన టిడిపి, సభ్యత్వం కార్యక్రమాల్లో కార్యకర్తలంతా చురుగ్గా పాల్గొన్నారు. పార్టీ కార్యకలాపాలను డిజిటల్ విధానంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించి పనిచేసిన వారిని గుర్తించాలన్నదే మన పార్టీ విధానం. అధికారంలోకి వచ్చాక కేడర్ ను మరువకుండా చంద్రబాబు గారు, నేను ప్రతిజిల్లాకు వెళ్లినపుడల్లా కార్యకర్తలను కలుస్తున్నాం. పార్టీ అధినేత నుంచి కార్యకర్త వరకు పార్టీ ఆదేశాలను అమలు చేస్తాం. తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబం. పార్టీ సంస్థాగత విషయాలు, సమస్యలపై చంద్రబాబు గారితో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నా. 10 నిర్ణయాల్లో ఒక తప్పు జరగొచ్చు,తప్పులున్నపుడు వివిధ స్థాయిల్లో నాయకుల ద్వారా తమ దృష్టికి తెస్తే సరిదిద్దుకుంటాం అని లోకేష్ అన్నారు.జులై 2వతేదీ నుంచి ప్రతిఒక్కరూ గడపగడపకు వెళ్లి గత ఏడాది కాలంలో మనం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బాబు సూపర్ ? 6 కార్యక్రమాలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. తల్లికి వందనం పథకం కింద ఒక్క జిఓ తో రూ.8,745 వేల కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశాం. ఆర్థిక ఇబ్బందులున్నా నిర్ణీత సమయానికే తల్లికి వందనం పథకాన్ని విజయవంతంగా అమలుచేశాం. మెగా డిఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాం. పెద్దఎత్తున పరిశ్రమలను రప్పించడం ద్వారా అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు శాయశక్తులా కృషిచేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా వృద్ధులకు 4వేల పెన్షన్ అందజేస్తున్నాం. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నాం.అహంకారం, ఇగోలను ప్రజలు హర్షించరు. గత పాలకులు అహంకారంతో వ్యవహరించడం వల్లే 151 కాస్త 11కి పడిపోయింది. ఎవరైనా నాయకులు తప్పుగా ప్రవర్తిస్తే ఆ ప్రభావం పార్టీపై పడుతుంది.



## సీబీఎస్‌ఈ 10వ తరగతి బోర్డు పరీక్షలు ఇక నుంచి ఏడాదికి రెండుసార్లు


న్యూఢిల్లీ: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (అబాఇ) కీలక నిర్ణయం తీసుకుంది. 2026 నుంచి సీబీఎస్‌ఈ 10వ తరగతి పరీక్షలు ఏడాదిలో రెండుసార్లు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. మొదటి విడత పరీక్షలు ఫిబ్రవరిలో ఉంటాయి. ఈ పరీక్షలకు విద్యార్థులంతా తప్పనిసరిగా హాజకావాల్సి ఉంటుంది. ఇక రెండో విడత పరీక్షలు మేలో ఉంటాయి. ఇది ఐచ్ఛికం. తమ పెర్ఫారమెన్స్ పెంచుకోవాలని ఆశించే విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. ఇంటర్నల్ అసెస్‌మెంట్ మాత్రం అకడమిక్ సెషన్‌లో ఒకేసారి ఉంటుంది

## స్వతంత్ర భారత చరిత్రలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం

### అప్పటి కాంగ్రెస్ అధికార దాహానికి నిదర్శనం

### జనసేనాని, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి,జూన్25: 1975 జూన్ 25న విధించిన ఎమర్జెన్సీ స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత చీకటి అధ్యాయాలలో ఒకటని.. ఇది కేవలం ఒక రాజకీయ సంఘటన కాదు.. ఇది రాజ్యాంగానికి ప్రత్యక్ష ద్రోహమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్బంగా బుధవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం.. అప్పటి కాంగ్రెస్ నాయకత్వం అధికార దాహానికి చిహ్నమని అన్నారు. పత్రికలను అణచివేశారని, ప్రతిపక్షాల గొంతు నొక్కివేశారని, ప్రాథమిక హక్కులను నిలిపివేశారని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్.కె.అద్వానీ, జార్జ ఫెర్నాండెజ్, మొరార్జీ దేశాయ్ వంటి గొప్ప నాయకులు అనేక మంది ప్రజాస్వామ్య రక్షణ కోసం నిలబడి జైలు పాలయ్యారని పవన్ కల్యాణ అన్నారు. ఈ రాజ్యాంగ ద్రోహానికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నియంతృత్వానికి వ్యతిరేకంగా నిర్భయంగా నిలబడి మన ప్రజాస్వామ్య గౌరవాన్ని నిలబెట్టిన వారి త్యాగాలను గుర్తు చేసుకోవడానికి 'సంవిధాన్ హత్య దివస్'ను పాటిస్తామని అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా నిలబడిన



నాయకుడు చేసిన త్యాగాలను, వారి గొంతులను అణచివేసిన లక్షలాది మంది వేదనను గుర్తుచేసుకుం దామన్నారు. నేటికీ, రాజకీయాల పేరుతో మన రాజ్యాంగాన్ని రాజీ చేసే ఏ ప్రయత్నానికైనా దూరంగా ఉండాలని పవన్ కల్యాణ్ అన్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని (ఎమ్జ్గం÷న్సీ) విధించారు. ఆమె తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళనలు రేకెత్తించింది. భారతదేశం వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైంది. రాజకీయ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలందరి జీవితాలలో అది చేదు సమయం. ప్రతిపక్ష నాయకులను అణచివేయడమే లక్ష్యంగా ఇందిరాగాంధీ యంత్రాంగం పనిచేసింది. వందలాది ప్రతిపక్ష నేతలను, వేల మంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్రతకు కూడా కళ్లెం వేయడానికి ప్రయత్నించింది. చెప్పినట్లు నడచుకునే న్యాయమూర్తులను, సీనియారిటీని కాదని ఎంచుకుంది.

## అంతరిక్షంలోకి అడుగుపెట్టిన శుభాంశు శుక్లా

### కెనడీ స్పేస్ సెంటర్ నుంచి అంతరిక్ష ప్రయోగం సక్సెస్

### స్పేస్ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా మరో ముగ్గురితో కలసి ప్రయాణం



న్యూఢిల్లీ,జూన్25: భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి విజయవంతంగా దూసుకెళ్లారు. దీంతో అతను మరో చరిత్ర సృష్టించారు. శుభాన్షు కక్ష్యకు చేరుకున్న రెండవ భారతీయుడు , అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకి ప్రయాణించిన మొదటి భారతీయుడు అయ్యారు. ఈ ప్రయోగం బుధవారం ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి స్పేస్ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా జరిగింది. ఆక్సియం-4 మిషన్ ఒక ప్రైవేట్ అంతరిక్ష విమాన వెంచర్. శుక్లాతో పాటు మరో ముగ్గురు అంతర్జాతీయ వ్యోమగాములు అంతరిక్షంలో చేరారు. శుభాన్షు అంతరిక్షయాత్ర భారతదేశ అంతరిక్ష కార్యక్రమంలో ఓ ముఖ్యమైన ఘట్టం. 41 సంవత్సరాల తర్వాత ఒ భారతీయుడు అంతరిక్షంలోకి ప్రయాణించడం ఇదే మొదటిసారి. 1984లో భారత వైమానిక దళ అధికారి, స్క్వాడ్రాన్ లీడర్ రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి దూసుకెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. కజకిస్తాన్ నుంచి సోవియెట్ అంతరిక్ష నౌకలో సోయెజ్ -టి-11 అంతరిక్ష నౌకద్వారా అంతరిక్షంలోకి దూసుకెళ్లిన భారతీయుడు అయ్యాడు. నాలుగు దశాబ్దాల తర్వాత మరో అద్భుతం ఇది.శుభాన్షు శుక్లా కక్ష్యలోకి దూసుకెళ్లడం ద్వారా భారత అంతరిక్షచరిత్రలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాడు. అలాగే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం( ఐఎస్ ఎస్ ) ప్రయోగాలు చేస్తున్న మొదటి భారతీయపౌరుడిగా రికార్డులకు ఎక్కాడు, రాకేశ్ శర్మ చారిత్రాత్మక అంతరిక్షయాత్ర జరిగిన తర్వాత ఒక సంవత్సరానికి 1985లో జన్మించిన శుక్లా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కెప్టెన్, ప్రస్తుతం వ్యోమగామి. ఆక్సియమ్ స్పేస్ యాక్స్ -4 మిషన్లో భాగంగా ఎ÷-లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి స్పేస్ ఎక్స్ డ్రాగన్ అంతరిక్షనౌకను ప్రయోగించారు. బుధవారం ఫాల్కన్ -9 లోని మెర్లిన్ ఇంజన్లు నిప్పులు చిమ్ముకుంటూ స్పేస్ ఎక్స్ప్లొగ్రాన్ ను ఎర్త్ ఆర్బిట్ లోకి తీసుకెళ్లింది. నిర్దేశిరచిన ఖచ్చితత్వంతో ఫాల్కన్-9 డ్రాగన్ ను కక్ష్యలో ప్రవేశపెట్టింది. రెండోదశలో డ్రాగన్ మరింత ముందుకు దూసుకెళ్లి అంతరిక్ష ప్రయోగశాల వైపు సాగింది. ప్రయోగం ప్రారంభం కావడానికి ఓ గంటముందు శుక్లా, ఇతర వ్యోమగాములు తమతమ కుటుంబ సభ్యులకు వీడ్కోలు పలికారు. శుక్లా భార్య,పిల్లలు కూడా శుభాకాంక్షలు చెప్పారు. విఘ్నాలతో ఆలస్యమైన అంతరిక్ష ప్రయాణం కొన్ని విఘ్నాల కారణంగా మే 28నే జరగాల్సిన ఈ ప్రయోగం ఆలస్యం అయింది. సాంకేతిక లోపాలు,ఫాల్కన్ -9, డ్రాగన్ అంతరిక్ష నౌక, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వాతావరణ పరిస్థితులు, ఇలా ఎన్నో కారణాల వల్ల జాప్యం జరిగింది. నలుగురు వ్యోమగాములు దాదాపు నెల్లాళ్లపాటు నిర్బంధంలో ఉండాల్సివచ్చింది.

# సంపాదకీయం

గురువారం 26-06-2025

## మళ్లీ తెరపైకి వంగ బాబా జోస్యం

రాజకీయాలు, యుద్ధాల మధ్య ప్రపంచం నలిగిపోతుంటే.. కొత్తగా మరో షాకింగ్ విషయం ప్రచారం అవుతోంది. రాబోయేది భయంకరమైన కాలమని ఓ పాపులర్ జోస్యం చెబుతోంది. ఇది అలాంటి ఇలాంటి జోస్యం కాదు. ప్రపంచానికి జోస్యం పవరేంటో చెప్పిన బాబా వంగా లాంటి జపాన్ బాబా వంగ ఊహించిన విషయం. ప్రపంచాన్ని రెండు మూడేళ్లు వణికించిన మహమ్మారి కరోనా మళ్లీ వస్తుందని షాకింగ్ ప్రిడిక్షన్ చెప్పారు ఈ జపాన్ బాబా వంగా! నిజానికి, 2025 సంవత్సరం యుగాంతానికి ఎంట్రీ పాయింట్ అవుతుందని బాబా వంగా చెప్పాగా.. ఇప్పుడు జపాన్‌కు చెందిన భవిష్యత్ దర్శిని, ర్యో టసుకి కూడా ఇలాంటి జోస్యమే చెప్పారు. మరి, ఇవన్నీ ఒట్టి మాటలేనని కొట్టి పారేయగలమా..? ప్రపంచానికి మరోసారి కరోనా కష్టాలు తప్పదా..? జపాన్ బాబా వంగగా ప్రఖ్యాతి చెందిన ర్యో టసుకీ. రాబోయేదంతా వినాశనమేనా..? మనుషులంతా నశించి పోతారా..? భూమి మనుగడ ఇక కష్టమైనా..? ఇప్పటి వరకూ ఊహిస్తున్న డూమ్స్ డేకు రోజులు దగ్గర పడ్డాయా..? ఈ సంవత్సరమే మనుషుల అంతానికి ఎండింగ్ పాయింటా..? ప్రపంచమంతా నమ్ముతున్న ఓ జోస్యం చెబుతున్న మాటలివి. రాబోయే విలయం గురించి ప్రపంచ ప్రఖ్యాత భవిష్యవాణి బాబా వంగా షాకింగ్ జోస్యం చెప్పగా.. ఇప్పుడు.. జపాన్ బాబా వంగగా ప్రఖ్యాతి చెందిన ర్యో టసుకీ జోస్యం కూడా ఇలాంటి భయంకరమైన విషయాన్నే వెల్లడించినట్లు తెలుస్తోంది. 2025 ఘోర కలిని చూపిస్తుందనే కంగారు. నిజానికి, బాబా వంగా చెప్పిన మాటలు తేలికగా కొట్టి పారేయలేం. ఎందుకంటే, 50 ఏళ్ల క్రితమే భవిష్యత్తును ఊహించిన బాబా వంగ చెప్పిన చాలా విషయాలు ఇప్పటికే నిజమై కనిపించాయి. అలాగే, ర్యో టసుకీ ఊహించిన అంశాలను కూడా చాలా మంది నమ్ముతారు. అందుకే, రాబోయే కరోనా దాడి గురించి ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు ప్రపంచాన్ని కలవరానికి గురిచేస్తున్నాయి. 2025 ఘోర కలిని చూపిస్తుందనే కంగారు పుడుతోంది. జపనీస్ మాంగా కళాకారిణిగా పేరున్న ర్యో టసుకీ. కాస్త వింతగా ఉన్నా.. ర్యో టసుకీ అంచనాలకు చాలా ఖ్యాతి ఉందనడంలో సందేహం లేదు. జపనీస్ మాంగా కళాకారిణిగా పేరున్న ర్యో టసుకీ.. అందుకే, మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. కరోనా వైరస్ త్వరలో తిరిగి రావచ్చని ఆమె హెచ్చరికలను లైట్‌గా తీసుకోని పరిస్థితి ఉంది. ర్యో టసుకీ.. 1999లో రాసిన తన కామిక్ పుస్తకంలో.. 2020లో వచ్చిన కరోనా వ్యాప్తిని ముందే ఊహించినట్లు ఉంది. కాగా? ఇది జరిగిన దాదాపు ఒక దశాబ్దం తర్వాత అంటే.. ఇంచుమించుగా.. 2030లో కోవిడ్ వైరస్ మరోసారి ఆవిర్భావం చెందుతుందని ఆమె వెల్లడించినట్లు తెతుస్తోంది. "ది ఫ్యూచర్ యాజ్ ఐ సీ ఇట్" అనే తన కామిక్‌లో.. జపాన్ బాబా వంగా రాసింది గమనిస్తే.. "2020 చుట్టూ తెలియని వైరస్ కనిపిస్తుంది. "ది ఫ్యూచర్ యాజ్ ఐ సీ ఇట్" అనే కామిక్‌లో వెల్లడి. తర్వాత, ఏప్రిల్‌లో అది దాని గరిష్ట స్థాయికి చేరుకుంటుంది." అని రాశారు. అయితే, ఆ ఏప్రిల్‌కు సంబంధించిన ఖచ్చితమైన సంవత్సరాన్ని ఆమె పేర్కొనకపోయినా.. ప్రారంభంలో చెప్పిన 2020 అంచనా కళ్లముందే కనిపించింది. 2019 చివరిలో ప్రారంభమైన కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని ఎలా వణికించిందో అందరికీ అర్థం అయ్యింది. అలాగే, 2021లో దాని మరో విజృంభణ ఎంత ప్రాణాంతక పరిస్థితిని పరిచయం చేసిందో తెలిసింది. అందుకే, జపాన్ బాబా వంగ మాటల్లో.. ఏప్రిల్ నెల, దశాబ్దం తర్వాత అనే పదాలపై ఇప్పుడు భయం నెలకొంది. 2030లో వైరస్ తిరిగి రావచ్చన్న రియల్ బాబా వంగా. నిజానికి, 2030లో వైరస్ తిరిగి రావచ్చని రియల్ బాబా వంగా చెప్పారు. ఆమె రచనల ప్రకారం, "వైరస్ ఒకటి అదృశ్యమవుతుంది కానీ దాదాపు 10 సంవత్సరాల తర్వాత తిరిగి కనిపిస్తుంది" అని సూచించారు. ఇప్పుడు, వీళ్లద్దరి కాలక్రమం నిజమైతే.. అది 2030 సంవత్సరం నాటికి తిరిగి రావచ్చనే అంచనా ఉంది. అయితే, రెండు దశాబ్దాల క్రితం మొదటిసారిగా ప్రచురించబడిన ర్యో టసుకీ కామిక్ పుస్తకంపై.. ఇప్పుడు, ప్రజారోగ్య నిపుణులు చర్చిస్తున్నారు. ఎందుకంటే.. ప్రపంచ నిపుణులు కూడా దాదాపుగా ఇదే అంశాన్ని వెల్లడించిన సందర్భాలు లేకపోలేదు.జపాన్ బాబా వంగా ప్రిడిక్షన్ ఆసక్తిని రేపుతోంది. 15 సంవత్సరాల ప్రవచన చక్రం ప్రకారం.. ర్యో టసుకీ అంచనాల ప్రకారం.. 15 సంవత్సరాల ప్రవచన చక్రం ఉంది. అంటే 2030లో మహమ్మారి తిరిగి రాకపోతే? అది 2045 లో కూడా కార్యరూపం దాల్చవచ్చు. అయితే, దీన్ని ఎవరు నమ్మినా నమ్మకపోయినా.. ఆమె, జూలై 2025లో సునామీతో సహా ఇతర భయంకరమైన పరిణామాలు చూడాల్సి వస్తుందని అంచనా వేసింది. అయితే, గతంలో ఆమె దర్శనాల ఖచ్చితత్వాన్ని నమ్మిన చాలా మంది దీన్ని నమ్ముతున్నారు. ఈ జపానీస్ బాబా వంగా.. గతంలో ప్రిన్సెస్ డయానా మృతి, పాపులర్ సింగర్ ఫ్రెడ్డీ మెర్క్యూరీ మరణాలతో సహా అనేక అంచనాలు నిజమయ్యాయి. అయితే, ఇవన్నీ ఆమె తన కలలలో దర్శనాల ద్వారా చెప్పగలుగుతున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ కలలను ఆమె వ్రాతపూర్వకంగా కానీ, లేదంటే చిత్రాలు రూపంలో గాని వెల్లడిస్తుంది. ఈ జోస్యంలో నిజానిజాలు ఎంత..? ఇటీవల, మూడో ప్రపంచ యుద్ధం గురించి అంతర్జాతీయంగా ఆందోళనలు వచ్చిన సందర్భంలో.. 2025లో యూరప్ యుద్ధం వస్తుందని బాబా వంగా జోస్యం చెప్పారు. ఇది నిజమైతే పరిస్థితి ఏంటా అనే ఆందోళనను పెంచింది. ఇప్పుడు, జపాన్ బాబా వంగా చెప్పిన మాట కూడా ఇలాంటి చర్చనే లేవదీసింది. ఈ జోస్యంలో నిజానిజాలు ఎంతనే దాని కంటే.. ఆమె రాసిన మంగా పుస్తకంలో వాస్తవాలు స్పష్టంగా ఉన్నాయా లేదా అని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. 1995 కోబ్ భూకంపం, 2011 గ్రేట్ ఈస్ట్ జపాన్ భూకంపం.. 70 సంవత్సరాల వయసున్న ర్యో టసుకీ చాలా కాలం తర్వాత మళ్లీ వార్తల్లోకి ఎక్కారు.

## అమ్మాయిలు అంత క్రూరంగా మారిపోతున్నారే...

### 11 రాష్ట్రాల పోలీసులకు ముప్పతిప్పలు

చెన్నై, జూన్ 25, ఓ యువకుడిని చెన్నైకు చెందిన ఓ అమ్మాయి "వన్ సైడ్ లవ్" చేసింది. అయితే, ఆమె ప్రేమను అతడు ఒప్పుకోకపోవడంతో ఆ అమ్మాయి ప్రతీకారం తీర్చుకోవడానికి భారీ ప్లాన్ వేసింది. ఇందులో భాగంగా దేశంలోని 11 రాష్ట్రాలను కూడా భయపెట్టింది. చివరకు ఆమెను పోలీసులు అరెస్టు చేసి, వివరాలు తెలిపారు.రోబోటిక్స్ చదువుకుని డెలాయిట్ సంస్థలో సీనియర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న రెని జోషిల్డా అనే యువతి డివిజ్ ప్రభాకర్ అనే యువకుడిని వన్ సైడ్ లవ్ చేసింది. 2025 ఫిబ్రవరిలో ప్రభాకర్ మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. దీంతో ప్రభాకర్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని అతడి పేరుతో అనేక ఫేక్ ఈ-మెయిల్ అకౌంట్లు క్రియేట్ చేసింది. ఆ ఈ-మెయిల్ ఐడీలతో వివిధ ప్రాంతాకు ఆమె బాంబు బెదిరింపులు మెసేజ్‌లు పంపింది.ప్రభాకర్ పేరుతో జోషిల్డా పంపిన ఈ బెదిరింపులు దేశంలోని 11 రాష్ట్రాల్లో అలజడి రేపాయి. పబ్లిక్ ప్రాంతాలను టార్గెట్ చేస్తూ పంపిన ఈ బెదిరింపులకు అనేక పోలీస్ విభాగాలు సంయుక్తంగా స్పందించాయి. బెదిరింపు ఈ-మెయిల్స్ ఎవరు పంపుతున్నారన్న విషయంపై పోలీసులు విచారణ చేపట్టారు. చివరకు అహ్మదాబాద్‌లోని సైబర్ క్రైం విభాగం జోషిల్డాను గుర్తించి అరెస్టు చేసింది.జోషిల్డా డార్క్ వెబ్ ద్వారా ఈ బెదిరింపు ఈ-మెయిల్స్‌ను పంపింది. దీంతో తనను ఎవరూ గుర్తుపట్టరని అనుకుంది. ఆ సమయంలో ఆమె చేసిన ఓ చిన్న తప్పిదంతో పోలీసులకు దొరికిపోయింది. చెన్నైలోని ఆమె లొకేషన్‌ను పోలీసులు ట్రేస్ చేసి పట్టుకున్నారు. పోలీసులు ఆమె వద్ద నుండి డిజిటల్ డేటా, పలు ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు.తనను ప్రేమించనందుకు ప్రభాకర్‌ను ఇరికించాలన్న ఉద్దేశంతోనే ఆమె ఈ చర్యలకు పాల్పడిందని పోలీసులు వెల్లడించారు. తమిళనాడు రాజధాని చెన్నైలో ఓ మల్టీనేషనల్ కంపెనీలో సీనియర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న మహిళా ఇంజినీర్ రెనె జోషిడానే.. గుజరాత్ పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించి ముప్పుతిప్పలు పెట్టింది. వరుస బాంబు బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించి, ఆమెను అరెస్ట్ చేశారు. అయితే ఆమె పంపించిన ఈమెయిల్స్ నకిలీ ఇమెయిల్ ఐడీలు, వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్‌లు (ఎఖఔ), డార్క్ వెబ్ నుంచి వచ్చాయి. ఈ క్రమంలో బాంబు బెదిరింపులకు ఎందుకు పాల్పడ్డావని పోలీసులు ప్రశ్నించగా ఆమె చెప్పిన సమాధానం మరింత షాక్‌కు గురి చేసింది. తాను ప్రేమించిన విజయ్ ప్రభాకర్ అనే వ్యక్తి తనను మోసం చేసి మరో అమ్మాయిని పెళ్లిచేసుకున్నాడని, అతడిపై కక్ష సాధించేందుకే అతడి పేరుతో బాంబ్ బెదిరింపు ఈమెయిల్స్ పంపినట్లు జోషిడా తెలిపింది. బెదిరింపు మెయిల్స్ కేసులో అతడు ఇరుక్కుంటాడని భావించినట్లు చెప్పింది. తనను గుర్తించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ.. చిన్న పొరబాటువల్ల దొరికిపోయిందని పోలీసులు వెల్లడించారు.ఇంత పెద్ద మోసం వెనుక మరెవరైనా ఉన్నారా? లేదా ఆమె ఒంటరిగా చేసిన చర్యలేనా? అన్న కోణాల్లోనూ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. 11 రాష్ట్రాల పోలీస్ విభాగాలు మిగతా సమాచారాన్ని సేకరిస్తున్నాయి.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కవిత పేరు



హైదరాబాద్, జూన్ 25, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. తెలంగాణలో ఏడాదిగా ప్రకంపనలు రేపుతోన్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో లేటెస్ట్‌గా సిట్ విచారణ స్పీడప్ అయింది. ఇప్పుడు ఎమ్మెల్సీ కవిత పేరు కూడా తెరమీదకు వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై విచారణ జరుపుతున్న సిట్ ముందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ కవిత పేరును ప్రస్తావించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కవిత ఫోన్ మీద కూడా నిఘా పెట్టిందని ఆయన చెప్పారు. దీంతో ఇన్నాళ్లు వినిపించని కవిత పేరు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఒక్కసారిగా లైమ్‌లైట్‌లోకి వచ్చింది. కవిత మాత్రం తన ఫోన్ ట్యాపింగ్ అయిందన్న ప్రచారంపై నోరు మెదపడం లేదు. ఇటువంటి సమయంలో సిట్ గనుక కవితను సాక్షిగా పిలిస్తే ఆమె వెళ్తారా? వెళ్తే ఏం చెబుతారన్నది రాజకీయవర్గాల్లో ఆసక్తిరేపుతోంది.కొన్నాళ్లుగా బీఆర్ఎస్ పార్టీతో అంటీముట్టనట్లుగా ఉంటున్నారు ఎమ్మెల్సీ కవిత. ఆమె రాసిన లేఖ బయటికి రావడం..ఆ తర్వాత చిట్‌చాట్లు, ప్రెస్‌మీట్లు అంటూ కవిత చేసిన వ్యాఖ్యలతో గులాబీ బాస్ ఆగ్రహంగా ఉన్నారన్న టాక్ ఉంది. అందుకు తగ్గట్లే కాళేశ్వరం విచారణ రోజు ఫాంహౌస్‌కు వెళ్లిన కవితతో మాట్లాడేందుకు కూడా కేసీఆర్ ఇష్టపడలేదంటున్నారు. ఈ నేపథ్యంలో కవిత బీఆర్ఎస్‌లో ఉన్నారా? లేరా? అన్నట్లుగా ఉంది ఆమె ప్రజెంట్ సిచ్యువేషన్.సరిగ్గా ఇదే టైమ్‌లో బీఆర్ఎస్ హయాంలో కవిత ఫోన్ కూడా ట్యాప్ అయిందని గోనె ప్రకాశ్ బాంబ్ పేల్చారు. అయితే ఫోన్ ట్యాపింగ్ అంశంపై ముందు నుంచి సైలెంట్‌గా ఉంటూ వస్తున్నారు కవిత. మీ ఫోన్ కూడా ట్యాప్ అయ్యింది కదా అని మీడియా అడిగినా సమాధానం చెప్పేందుకు కవిత ఇష్టపడలేదు. తన ఫోన్ ట్యాప్ అయ్యిందని గాని..లేదని గాని చెప్పలేదు కవిత. కనీసం తన ఫోన్ ట్యాపింగ్ వార్తను కూడా ఖండించలేదు.అయితే బీఆర్ఎస్ పవర్‌లో ఉన్నప్పటి నుంచే కవిత రాజకీయంగా సొంతంగా ఎదిగే ప్రయత్నం చేశారని, ఆ క్రమంలోనే ఆమె ఫోన్ ట్యాప్ చేశారన్న ప్రచారం జరుగుతోంది. ఇందులో వాస్తవాలేంటో తెలియదు గాని..అదే నిజమైతే మాత్రం కవిత ఫోన్‌ను ట్యాప్ చేయాలని ఆదేశించింది ఎవరన్న దానిపైనే రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది.మరోవైపు తన ఫోన్ ట్యాప్ అయిందన్న సమాచారం కవితకు కూడా తెలుసు కాబట్టే ఆమె ఖండించడం లేదన్న టాక్ వినిపిస్తోంది. ఈ విషయంలో తాను ఏం మాట్లాడినా అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న తండ్రి కేసీఆర్‌కు ఇబ్బందిగా మారుతుందనే కవిత సైలెంట్ ఉంటున్నారట. దీంతో విచారణ జరుపుతున్న సిట్ అధికారులు బయటపెట్టే పేర్లలో కవిత ఉంటారా లేదా అన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. కవిత ఫోన్ ట్యాప్ అయ్యిందన్న ప్రచారం నేపథ్యంలో సిట్ ఆమెను కూడా పిలిచి స్టేట్‌మెంట్ రికార్డు చేయొచ్చన్న టాక్ వినిపిస్తోంది. అదే గనుక జరిగితే కవిత సిట్ ముందుకు వస్తారా? రారా అన్నది ఆసక్తి రేపుతోంది.ఒకవేళ సిట్ ముందుకు కవిత వస్తే ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి ఏం చెబుతారన్నది ఉత్కంఠ రేపుతోంది. ఎందుకంటే కొన్నాళ్లుగా కవిత బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్నారు. మరీ ముఖ్యంగా సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారు. కవితను తండ్రి కేసీఆర్ కూడా దూరం పెట్టారన్న చర్చ జరుగుతోంది. ఇలాంటి టైమ్‌లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ పిలిస్తే కవిత ఏం చెబుతారోనని అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్‌తో పాటు రాజకీయవర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## హాట్ కేక్ లా కొనేసిన పోటీదారులు

హైదరాబాద్, జూన్ 25, దేశంలో అత్యంత డిమాండ్ ఉన్న నగరాలలో హైదరాబాద్ ఒకటి. కోకాపేట పేరు చెబితే ఏకరం వంద కోట్లు ధర పలుకుతుందని రికార్డు ఉంది. దక్షిణాదిన బెంగళూరు, చెన్నై నగరాలకు రియల్ ఎస్టేట్లో హైదరాబాద్ పోటీ ఇస్తోంది. ఈ క్రమంలో గజం భూమి ధర ఏకంగా రూ.2.22 లక్షలు పలికి రికార్డు సృష్టించింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలిలోని ఓ కమర్షియల్ స్థలం గజం ధర రెండు లక్షల పైగా పలకడం నగరవాసులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. హైదరాబాద్ పరిధిలోని హౌసింగ్ బోర్డు స్థలాల వేలం ప్రక్రియను కేపీహెచ్బీనిర్వహించారు. కమర్షియల్ స్థలాల వేలంలో 53 మంది వరకు పోటీదారులు పాల్గొన్నారు. నగరంలోని చింతల్, గచ్చిబౌలి, నిజాంపేట తదితర ప్రాంతాల్లో వివిధ రకాలైన ప్లాట్లకు సోమవారం నాడు హౌజింగ్ బోర్డు అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. చింతల్ ప్రాంతంలో 266 చదరపు గజాల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ప్లాట్లు, గచ్చిబౌలి ప్రాంతంలో కమర్షియల్ ప్లాట్లు, నిజాంపేటలో 413 చదరపు గజాల ప్లాట్లు వీటిలో ఉన్నాయి. కూకట్‌పల్లి కెపీహెచ్‌బీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వించిన ఈ స్థలాల వేలం పాటలో 55 మంది పాల్గొన్నారని హౌజింగ్ కమిషనర్ పేర్కొన్నారుగచ్చిబౌలి ప్రాంతంలో 3271 చదరపు గజాల భూములు, చింతల్ ప్రాంతంలో 799.98 చదరపు గజాలు, నిజాంపేటలో 1653 చదరపు అడుగుల విస్తీర్ణంలోని ప్లాట్లను వేలం వేయగా రూ.65.02 కోట్లు బోర్డుకు ఆదాయంగా వచ్చిందిగచ్చిబౌలి హౌజింగ్ బోర్డు కాలనీలో ఉన్న 1487 గజాల కమర్షియల్ ల్యాండ్ ను గజానికి రూ.2.22 లక్షలు చొప్పున సుమారు రూ. 33 కోట్లకు కొనుగోలు చేశారు. ఈ భూములకు చదరపు గజానికి 1.20 లక్షలను ఆఫ్ సెట్ ధరగా నిర్ధారించగా వేలం పాటలో అది 2.22 లక్షలు పలికింది. అట్లాగే ఇదే ప్రాంతంలోని 1200 గజాల పాఠశాల భూములకు ఆఫ్ సెట్ ధర చదరపు గజానికి 80 వేలుగా నిర్ధారించగా, వేలంలో ఆ భూములకు రూ 1.12 లక్షలకు కొనుగోలు చేశారు. ఇక్కడి రెండు ఎంఐజి ప్లాట్లు చదరపు గజం రూ.1.86 లక్షలు, రూ. 1.32 లక్షల ధరలు పలికాయి. ఒక్క గచ్చిబౌలి ప్రాంతానికి సంబంధించిన భూముల ద్వారానే 55 కోట్ల 56 లక్షల 84 వేల మేర ఆదాయం హౌజింగ్ బోర్డుకు సమకూరింది.కుత్బుల్లాపూర్ మండలంలోని చింతల్ ప్రాంతంలోని హౌజింగ్ బోర్డు ఎంఐజీ ప్లాట్లు కూడా అత్యధిక ధరలతో బహిరంగ వేలంలో అమ్ముడు పోయాయి. ఈ ప్రాంతంలో మొత్తం పది ప్లాట్లను వేలం వేయగా వీటిలో ప్లాట్ నెం.113,114,115ల ద్వారానే సుమారు 8.11 కోట్ల మేర ఆదాయం వచ్చింది. నిజాంపేట-బాచుపల్లిలోని నాలుగు ప్లాట్లను సుమారు రూ.70 లక్షలకు వేలం పాటలో కొనుగోలు చేశారు.గచ్చిబౌలిలో 4 స్థలాలను వేలం వేయగా హాట్ కేక్ లా అన్నీ కొనేశారు. కుక్కలపార్కును ఆనుకుని ఉన్న 1,487 చదరపు గజాల స్థలం వేలం వేయగా, గజానికి రూ.1.20 లక్షలుగా ధర నిర్ణయించారు. వేలంలో పోటీ పడి మరి ఒక్క గజం రూ.2.22 లక్షల చొప్పున రూ.33 కోట్లకు ఒక పోటీదారు దక్కించుకున్నారు.మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం చింతల్ లోని ఎంజీఐ 10 స్థలాలు వేలంలోకి రాగా, 3 స్థలాలు అమ్ముడుపోయాయి. వీటి వేలం ద్వారా సుమారు రూ.8 కోట్ల ఆదాయం సమకూరింది. బాచుపల్లిలో 8 ప్లాట్లను వేలం వేస్తే 4 కొన్నారు. బీ-1 బ్లాక్ లోని ఎఫ్17 ప్లాటు అత్యధికంగా రూ.18.21 లక్షల ధరకు అమ్ముడుపోయింది. వేలం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మొత్తం రూ.65 కోట్ల ఆదాయం సమకూరగా, గచ్చిబౌలి భూముల వేలం ద్వారా 55 కోట్ల రూపాయలు వచ్చాయని హౌసింగ్ బోర్డు కమిషనర్ గౌతమ్ వేలం వివరాలు తెలిపారు.

## బావిని తవ్వి బాలుడి మృతదేహం వెలికితీత

రంగారెడ్డిమైలార్ దేవ్ పల్లి లక్ష్మి గూడా లో విషాద ఛాయలు నెలకొన్నాయి. బావిలో పడ్డ ఐదు ఎండ్ల బాలుడి మృతదేహాన్ని సహాయక బృందాలు బయటకు తీసాయి. 12 గంటలుగా సహాయక బృందాలు శ్రమించాయి.తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు కుటుంబ సభ్యులు విషాదం లో మునిగిపోయారు. మంగళవారం మధ్యాహ్నం ఐదేళ్ల ప్రిన్స్ ఆడుకుంటూ ప్రమాదవశాత్తు బావిలో పడిపోయాడు. బావిలో ఉన్న నీటిని తోడి, బుల్డోజర్స్ తో బావిని తొవ్వి మృతదేహాన్ని అధికారులు బయటకు తీసారు. తమ గారాల పట్టి ఇక లేడనే అనే విషయాన్ని తల్లితండ్రులు జీర్ణించుకోలేక పోతున్నారు. గుండెలు బాదుకుంటూ విలపిస్తున్నారు.

## ఆరేళ్ల తర్వాత పెంపు

### జూలై 1 నుంచి పెరగనున్న రైల్వే చార్జీలు

హైదరాబాద్, జూన్ 25, రైలు టికెట్ ధరలు స్వల్పంగా పెరగనున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది. కోవిడ్ 19 తర్వాత రైల్వే మొదటిసారిగా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ స్వల్ప ఛార్జీల పెరుగుదల జూలై 1 నుంచి అమల్లోకి రానున్నాయి. నాన్ ఏసీ మెయిల్/ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధర కిలోమీటర్‌కు 1 పైసా, ఏసీ తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు 2 పైసల చొప్పున పెరగనున్నాయి. 500 కిలోమీటర్లలోపు ప్రయాణానికి సబర్బన్ టిక్కెట్లు, సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఛార్జీల పెంపు ఉండదు. 500 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరాలకు టికెట్ ధరలు పెరుగుతాయి. 500 కిలోమీటర్లకు పైగా ప్రయాణించాలంటే కిలోమీటరుకు సగం పైస పెరుగుతుంది. నెలవారీ సీజన్ టికెట్‌లో ఎటువంటి పెంపు ఉండబోదని రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ మేరకు రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై రైల్వే శాఖ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.అలాగే జూలై 1 నుంచి తత్కాల్ రైలు టిక్కెట్ బుకింగ్‌లకు ఆధార్ ప్రామాణీకరణ తప్పనిసరి చేస్తూ ఇండియన్ రైల్వే ఇటీవల ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. రైల్వే మంత్రిత్వ శాఖ అన్ని రైల్వే జోన్‌లకు ఈ మార్పును అమలు చేయనుంది. తత్కాల్ పథకం ప్రయోజనాలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకే ఆధార్ ప్రామాణీకరణ తీసుకువచ్చినట్లు రైల్వే శాఖ తెలియజేసింది. దీంతో జూలై 1,2025 నుంచి తత్కాల్ పథకం కింద టిక్కెట్లను ఆధార్ ప్రామాణీకరించిన వినియోగదారులు మాత్రమే ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ద్వారా టికెట్ బుకింగ్‌కు అవకాశం ఉంటుంది. జూలై 15 ప్రయాణికులు తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకునేటప్పుడు ఆధార్ ఆధారిత ౠఖ ప్రామాణీకరణ దశ అమలులోకి వస్తుందని, ప్రయాణికులు విధిగా దీనిని పూర్తి చేయాల్సి ఉంటుందని మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కొత్త మార్గదర్శకాల ద్వారా భారతీయ రైల్వేల అధీకృత బుకింగ్ ఏజెంట్ల తత్కాల్ టికెట్ రిజర్వేషన్లపై పరిమితులను విధించినట్లైంది.ంఅ క్లాస్ బుకింగ్‌లకు ఉదయం 10.00 నుంచి ఉదయం 10.30 వరకు, నాన్-ంఅ క్లాస్ బుకింగ్‌లకు ఉదయం 11.00 నుంచి ఉదయం 11.30 వరకు అవకాశం ఉంటుంది. రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ సెంటర్ (అఖీమా), ఎఖీఉఅ.. ఈ రెండింటినీ అవసరమైన సిస్టమ్ మార్పులు చేయాలని, ఈ మార్పులను అన్ని జోనల్ రైల్వే డివిజన్లకు తెలియజేయాలని రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఈ చొరవ ప్రయాణికుల కోసం తత్కాల్ రిజర్వేషన్ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి ఈ ప్రక్రియను తీసుకువచ్చింది. జూలై 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. అదేరోజు నుంచి టికెట్ ధరల పెంపు కూడా అమల్లోకి రానున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి

## ఇందిరమ్మ ఇళ్లపై ఆసక్తి చూపని గ్రామస్తులు

అదిలాబాద్, జూన్ 25, ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. లబ్ధిదారులను ఎంపిక చేసి ఐదు నెలలు గడిచినా, ఆర్థిక స్థోమత లేక, వర్షాకాలంలో ఎక్కడ ఉండాలనే భయంతో చాలామంది నిర్మాణాలు ప్రారంభించలేదు. ఇల్లు కట్టుకోని వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేస్తామని అధికారులు తెలిపారు, అయితే పాత లబ్ధిదారులు ఎప్పుడైనా ముందుకొస్తే వారికి మంజూరు చేస్తామని చెప్పారు.ఇల్లు లేని నిరుపేదలకు సొంతిళ్లు నిర్మించి ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం ఆదిలాబాద్ జిల్లాలో అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేసి 5 నెలలు గడిచినా.. చాలా మంది నిర్మాణ పనులను ప్రారంభించలేదు. మరీ ముఖ్యంగా సొంత ఖర్చులతో ఇళ్లను నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేకపోవడం, వర్షాకాలంలో ప్రస్తుతం నివాసం ఉంటున్న పాకలను తొలగిస్తే ఎక్కడ ఉండాలనే భయం వంటి కారణాలతో చాలా మంది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే ఇలాంటి వారికి ఐకేపీ ద్వారా రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు లోన్ ఇచ్చేందుకు కూడా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. అయినప్పటికీ ఆ రుణం తీసుకునేందుకు చాలా మంది లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. ప్రస్తుతం నివసిస్తున్న పాకలను తొలగిస్తే.. ఇప్పుడు వర్షాకాలంలో ఎక్కడ నివసించాలనే బెంగతో అక్కడి జనం ఆసక్తి చూపడం లేదని పలుచోట్ల అధికారుల దృష్టికి వచ్చింది. మరోవైపు గ్రామాల్లో ఇళ్లు అద్దెకు దొరకడం చాలా కష్టంగా మారిందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఆదిలాబాద్ జిల్లాలో మొదటి విడతలో 17 మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశారు. జనవరి 26వ తేదీన మండలానికి ఒక గ్రామం చొప్పున ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అధికారులు మంజూరు పత్రాలు అందించారు. ఇప్పటికీ లబ్ధిదారులు పనులు ప్రారంభించకపోవ డంతో పంచాయతీ కార్యదర్శులు వారితో తరచూ సంప్రదింపులు జరుపుతునే ఉన్నారు. వారు మాత్రం రేపు, మాపు అంటూ వాయిదా వేస్తూ కాలం గడిపేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే ఉన్నతాధికారుల ఆదేశంతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడానికి ఆసక్తి లేని లబ్ధిదారుల పేర్ల జాబితాను ఎంపీడీఓల నుంచి సేకరించారు. జిల్లాలోని ఏజెన్సీ పరిధిలోకి వచ్చే నార్నూర్, ఉట్నూర్, గాదిగూడ, సిరికొండ మండలాల్లో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవటం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోంది. భోరజ్ మండలం పిప్పర్‌వాడలో 46 మంది.. మావల మండలం వాఘాపూర్‌లో 45 మంది.. తాంసి మండలం హస్నాపూర్‌లో 26 మంది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు ఆసక్తి లేనట్లు అధికారులు గుర్తించారు.ఇక బేల మండలం డోప్టాలో 83 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా.. అందులో సగం మంది ఇంకా నిర్మాణ పనులు మొదలుపెట్టలేదు. వారిలో 30 మందికి అసలు ఇల్లు నిర్మించుకునేందుకు.. ఆసక్తి లేదని అధికారులు గుర్తించారు. బోథ్ మండలం కుచులాపూర్‌లో 232 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా.. సగానికంటే ఎక్కువ ఇళ్ల పనులు ఇంకా ప్రారంభించనే లేదు.

# మారన్ సోదరుల మధ్య తారాస్థాయికి విభేదాలు

హైదరాబాద్, జూన్ 25,తమిళనాడు రాజకీయ, వ్యాపార వర్గాల్లో గణనీయమైన ప్రభావం కలిగిన మారన్ కుటుంబంలోని అన్నదమ్ముల దయానిధి మారన్, కళానిధి మారన్ మధ్య ఉద్భవించిన వివాదం ఇప్పుడు రాష్ట్రంలో దుమారం రేపుతోంది.సంపన్నులైనా.. నిరుపేదలైనా అన్నదమ్ముల మధ్య గొడవలు కామన్. ఆస్తి పంపకాల విషయంలోగానీ, ఇతర అంశాల్లో గానీ గొడవలు జరుగుతుంటాయి. తాజాగా అలాంటి గొడవే తమిళనాడు అధికార పార్టీని షేక్ చేస్తోంది. ఈ గొడవ కారణంగా ఐపీఎల్ క్రికెట్ టీం ఎస్ఆర్హెచ్ మేనేజ్మెంట్‌పైనా ప్రభావం చూపుతుంది. సన్ నెట్‌వర్క్స్ ఛానెల్, డీఎంకే పార్టీని ప్రభావితం చేస్తుంది.తమిళనాడు రాజకీయ, వ్యాపార వర్గాల్లో గణనీయమైన ప్రభావం కలిగిన మారన్ కుటుంబంలోని అన్నదమ్ములు దయానిధి మారన్, కళానిధి మారన్ మధ్య ఉద్భవించిన వివాదం ఇప్పుడు రాష్ట్రంలో దుమారం రేపుతోంది. డీఎంకే ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి అయిన దయానిధి మారన్, సన్ టీవీ నెట్‌వర్క్ చైర్మన్ కళానిధి మారన్‌పై 2003లో సన్ టీవీ షేర్ల అక్రమ బదిలీలు, ఆర్థిక మోసాలు చేశారని ఆరోపిస్తూ జూన్ 10న లీగల్ నోటీసు జారీ చేశారు. ఈ వివాదం సన్ టీవీ నెట్‌వర్క్‌లో షేర్‌హోల్డింగ్ నిర్మాణంపై దృష్టి సారిస్తుంది, ఇది గతంలో మారన్ కుటుంబం, మాజీ ముఖ్యమంత్రి ఎం. కరుణానిధి కుటుంబం మధ్య సమానంగా పంచబడింది.దయానిధి మారన్ తన లీగల్ నోటీసులో కళానిధి మారన్‌పై గంభీరమైన ఆరోపణలు చేశారు. 2003లో, వారి తండ్రి మురసోలి మారన్ అనారోగ్యంతో ఉన్న సమయంలో, కళానిధి 12 లక్షల ఈక్విటీ షేర్లను తన పేరిట అక్రమంగా బదిలీ చేసుకున్నారని, ఇది సరైన విలువ లేకుండా మరియు షేర్‌హోల్డర్ల అనుమతి లేకుండా జరిగిందని ఆరోపించారు. ఈ బదిలీల వల్ల కళానిధి సన్ టీవీలో 75% వాటాను సొంతం చేసుకున్నారని, దీని వల్ల ఆయన 2023 వరకు 5,926 కోట్ల రూపాయల డివిడెండ్‌లను, 2024లో మాత్రమే 455 కోట్ల రూపాయలను ఆర్జించారని దయానిధి పేర్కొన్నారు. అదనంగా, ఈ ఆర్థిక లాభాలను సన్ డైరెక్ట్, స్పైస్‌జెట్, సన్‌రైజర్స్ హైదరాబాద్ వంటి వివిధ వ్యాపారాలలో పెట్టుబడులకు ఉపయోగించారని ఆరోపణలు ఉన్నాయి.మారన్ సోదరుల వివాదం డీఎంకే పార్టీకి గణనీయమైన రాజకీయ సవాళ్లను తెచ్చిపెట్టింది. మారన్ కుటుంబం డీఎంకేతో దశాబ్దాలుగా గాఢమైన సంబంధాలు కలిగి ఉంది. ఈ వివాదం పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీసే అవకాశం ఉంది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే. స్టాలిన్ గత మూడు నెలల్లో ఈ సోదరుల మధ్య సంధానం కుదర్చడానికి రెండుసార్లు ప్రయత్నించినట్లు సమాచారం, కానీ దయానిధి సంధానానికి నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ వివాదం 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు డీఎంకేకు ఇబ్బందికరమైన పరిస్థితిని సృష్టించింది,

ఎందుకంటే ఇది పార్టీలోని అంతర్గత విభేదాలను, కరుణానిధి కుటుంబంతో సంబంధాలను ప్రశ్నార్థకం చేస్తుంది.ఈ వివాదం సన్ టీవీ నెట్‌వర్క్‌తోపాటు, కళానిధి మారన్ కుమార్తె కావ్య మారన్ నేతృత్వంలోని ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. దయానిధి మారన్ ఆరోపణలు నిజమైతే, బీసీసీఐ (బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా) ఎస్ఆర్‌హెచ్‌పై కఠిన చర్యలు తీసుకోవచ్చని ఊహాగానాలు ఉన్నాయి. ఇది ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం, ఆర్థిక స్థిరత్వంపై ప్రశ్నలను లేవనెత్తవచ్చు. ఇది జట్టు యొక్క భవిష్యత్తు కార్యకలాపాలను ప్రభావితం చేయవచ్చు. అయితే, ఎస్ఆర్‌హెచ్ ఇటీవల ఐపీఎల్ 2025లో కొన్ని విజయాలను సాధించింది, ఉదాహరణకు ఇషాన్ కిషన్ వంటి ఆటగాళ్లను కొనుగోలు చేయడం, ఇది జట్టు ఆన్?ఫీల్డ్ పనితీరును బలోపేతం చేసింది.సన్ టీవీ నెట్‌వర్క్, దాదాపు 24,400 కోట్ల రూపాయల మార్కెట్‌క్యాపిటలైజేషన్‌తో భారతదేశంలోని అతిపెద్ద మీడియా సంస్థలలో ఒకటిగా ఉంది. ఈ వివాదం వెలుగులోకి వచ్చిన తర్వాత, సన్ టీవీ షేర్లు జూన్ 19, 2025న 5% కంటే ఎక్కువ పడిపోయాయి, ఇన్వెస్టర్లలో ఆందోళనను సూచిస్తున్నాయి. దయానిధి మారన్ సన్ టీవీ షేర్‌హోల్డింగ్‌ను 2003 స్థితికి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇది కళానిధి 18 వేల కోట్ల రూపాయల వాటాను రద్దు చేసి, నియంత్రణను దయానిధి,కరుణానిధి కుటుంబ సభ్యులకు బదిలీ చేయవచ్చు. ఈ వివాదం సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్(ఎస్ఎఫ్ఐఓ) దర్యాప్తుకు దారితీస్తే, సన్ టీవీ కార్పొరేట్ పరిపాలన, ఆర్థిక స్థిరత్వంపై దీర్ఘకాలిక ప్రభావం ఉండవచ్చు.ఈ వివాదం తమిళనాడు రాజకీయ, వ్యాపార వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సామాజిక మాధ్యమాలలో ఈ గొడవ డీఎంకేకు రాజకీయంగా ఇబ్బందికరంగా ఉందని, సన్ టీవీ ఆర్థిక లావాదేవీలపై ప్రభావం చూపుతుందని చర్చలు జరుగుతున్నాయి. కొందరు ఈ వివాదాన్ని డీఎంకేలో అంతర్గత విభేదాలకు సంకేతంగా చూస్తున్నారు, మరికొందరు దీనిని కుటుంబ ఆస్తి విభజనలో సాధారణ వివాదంగా భావిస్తున్నారు. అదనంగా, కావ్య మారన్ వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా ఆమె రూమర్డ్ సంబంధం గురించిన వార్తలు, ఈ వివాదంతో ముడిపడి మీడియా దృష్టిని ఆకర్షిస్తున్నాయి, ఇది ఈ సమస్యకు మరింత సంక్లిష్టతరం చేస్తుంది.

# జూబ్లీహిల్స్ బై పోల్ లో నందమూరి వారసురాలు

హైదరాబాద్, జూన్ 25,తెలుగు రాజకీయాల్లో నందమూరి కుటుంబానికి ప్రత్యేక స్థానం. ఎన్టీఆర్ వారసులుగా నందమూరి హరికృష్ణతో పాటు బాలకృష్ణ రాజకీయం చేశారు. ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ హిందూపురం ఎమ్మెల్యేగా ఉన్నారు. మరోవైపు టిడిపిలో క్రియాశీలకంగా అవుతామనుకున్న తరుణంలో నందమూరి తారకరత్న మృతి చెందారు. జూనియర్ ఎన్టీఆర్ తో పాటు కళ్యాణ్ రామ్ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కానీ వారి సోదరి సుహాసిని మాత్రం యాక్టివ్ గా ఉన్నారు. తెలంగాణలో జరిగే ఉప ఎన్నికల్లో ఆమె పోటీ చేస్తారని ప్రచారం నడుస్తోంది. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. ఇప్పటికే అన్ని పార్టీలు సన్నాహాలు ప్రారంభించాయి. బిఆర్ఎస్ ఎమ్మెల్యే కావడంతో ఆ పార్టీ సెంటిమెంట్ వస్త్రాలను బయటకు తీస్తోంది. మరోవైపు కంటోన్మెంట్ తరహాలోనే ఈ సీట్లో పాగా వేయాలని కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది.అనుకోని అవకాశంగా తెలుగుదేశం పార్టీభావిస్తోంది. వాస్తవానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి గెలిచిన మాగంటి గోపీనాథ్ తెలుగుదేశం పార్టీకి చెందినవారు. టిడిపి ఎమ్మెల్యేగా గెలిచి బీఆర్ఎస్ లోకి ఫిరాయించారు. అందుకే ఉప ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి పోటీ చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. టిడిపికి మిత్రపక్షాలుగా ఉన్న బిజెపి, జనసేనతో తెలుగుదేశం పార్టీ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అక్కడ అభ్యర్థిత్వంపై ఒక అంచనాకు వచ్చినట్లు ప్రచారం సాగుతోంది. ఈ స్థానానికి అక్టోబర్లో ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది. దీనికి సంబంధించి సెప్టెంబర్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో ముందుంది. ఎలాగైనా ఈ స్థానాన్ని నిలబెట్టుకోవాలని చూస్తోంది. నియోజకవర్గంలో పరిస్థితుల అధ్యయనం, నిర్ణయాల కోసం పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ తో కూడిన కమిటీని సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. 2009 పునర్విభజనతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఏర్పడింది. 2014 నుంచి వరుసగా గెలుస్తూ వచ్చారు మాగంటి గోపీనాథ్. 2014లో టిడిపి నుంచి, 2018, 2023 ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి గెలుపొందారు. ఖైరతాబాద్ నుంచి విడిపోయి జూబ్లీహిల్స్ నియోజకవర్గం గా అవతరించింది. 2009లో మాత్రం కాంగ్రెస్ పార్టీ నుంచి విష్ణువర్ధన్ రెడ్డి గెలిచారు.ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి అజారుద్దీన్, పిజెఆర్ కుమార్తె విజయా రెడ్డి, నవీన్ యాదవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇక్కడ ముస్లిం మైనారిటీ ఓటింగ్ కీలకం. కాంగ్రెస్ ఎంఐఎం మధ్య ఒప్పందం కుదిరితే మాత్రం ఇక్కడ సమీకరణలు మారడం ఖాయం. మరోవైపు గోపీనాథ్ కుటుంబం నుంచే బిఆర్ఎస్ అభ్యర్థి పోటీ చేసే అవకాశం ఉంది. సాధ్యం కాకుంటే మాత్రం మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డికి సీటు కేటాయించే పరిస్థితి కనిపిస్తోంది. అయితే తెలుగుదేశం పార్టీ మాత్రం మిగతా రెండు మిత్రపక్షాలతో కలిపి ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. అటు మాగంటి గోపీనాథ్ చంద్రబాబుకు కావలసిన మనిషి. అందుకే ఆయన మరణ సమయంలో లోకేష్ ప్రత్యేకంగా పరామర్శించారు వారి కుటుంబ సభ్యులను.తెలంగాణలో టిడిపి విస్తరణ దిశగా చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారు. త్వరలో గ్రేటర్ ఎన్నికలు జరగనున్నాయి. అంతకుముందే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రూపంలో అవకాశం వచ్చింది. టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిని రంగంలో దించే పరిస్థితి కనిపిస్తోంది. టిడిపి నుంచి నందమూరి సుహాసిని బరిలోకి దించితే మంచి ఫలితం ఉంటుందని భావిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో కమ్మ ప్రాబల్యం అధికం. సామాజిక సమీకరణల దృష్ట్యా సుహాసిని అభ్యర్థిత్వం కలిసి వస్తుందని అంచనా వేస్తున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# కరసేవకుడి నుంచి కార్యసాధకుడి దాకా...

కరీంనగర్, జూన్ 25, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో రాజకీయంగా అనేక విజయాలు సాధించినప్పటికీ, సొంతిల్లు లేని నాయకుడిగా గుర్తింపు పొందారు.బండి సంజయ్.. తెలంగాణలో రాజకీయాలపై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసిన నేత. కరుడుగట్టిన హిందుత్వ వాది. హిందూ టైగర్‌గా కరీంనగర్ పట్టణ ప్రజలు, యువత పిలుచుకునే మాస్ లీడర్. సామాన్య కరసేవకుడిగా ప్రయాణం ప్రారంభించి.. ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఎదిగి. కార్య సాధకుడిగా గుర్తింపు పొందాడు. 30 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ఎట్టకేలకు సొంత ఇల్లు కొనుగోలు చేశాడు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో రాజకీయంగా అనేక విజయాలు సాధించినప్పటికీ, సొంతిల్లు లేని నాయకుడిగా గుర్తింపు పొందారు. ఇటీవల ఆయన చైతన్యపురి కాలనీలో రూ.98 లక్షలతో ఇంటిని కొనుగోలు చేసి, రాజకీయ జీవంతోపాటు వ్యక్తిగత జీవితంలో కూడా కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు.బండి సంజయ్ కరీంనగర్‌లో కార్పొరేటర్‌గా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. అక్కడి నుంచే రెండుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. కానీ రెండుసార్లు ఎంపీగా విజయం సాధించారు. ఇటీవల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా నియమితులై, ఆయన రాజకీయ ప్రభావం మరింత పెరిగింది. ఈ విజయాలన్నీ కరీంనగర్‌లోని అత్తగారి ఇంటి నుంచే సాధించడం విశేషం. ఈ నేపథ్యం ఆయన సామాన్యత, స్థానికులతో ఉన్న సన్నిహిత సంబంధాన్ని తెలియజేస్తుంది.ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో సొంతిల్లు లేకపోవడం బండి సంజయ్ వ్యక్తిగత జీవితంలో ఒక విశిష్ట అంశం. అయితే, చైతన్యపురిలోని తన కార్యాలయం సమీపంలో రూ.98 లక్షలతో ఇంటిని కొనుగోలు చేయడం ద్వారా ఆయన ఈ లోటును భర్తీ చేశారు. ఈ ఇంటి కొనుగోలుకు ఆయన సతీమణి అపర్ణ పేరిట రూ.85 లక్షల బ్యాంకు రుణం తీసుకోవడం, ఆర్థిక ప్రణాళికలో వారి జాగ్రత్తను సూచిస్తుంది. సోమవారం రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకోవడం ఈ ప్రక్రియను పూర్తి చేసిందిబండి సంజయ్ సతీమణి అపర్ణ బ్యాంకు అధికారిగా పనిచేస్తూ, కుటుంబ ఆర్థిక స్థిరత్వానికి దోహదపడుతున్నారు. రాజకీయ నాయకుడిగా ఉన్నప్పటికీ, అత్తగారి ఇంట్లో నివసించడం ద్వారా సంజయ్ సామాన్య జీవనశైలిని కొనసాగించారు.ఆర్థిక బాధ్యతను స్వీకరించడం ఆయన ఆర్థిక సమతుల్యతను ప్రతిబింబిస్తుంది.సొంతిల్లు కొనుగోలు చేయడం బండి సంజయ్ జీవితంలో కేవలం ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదు, ఇది ఆయన రాజకీయ, వ్యక్తిగత జీవితంలో స్థిరత్వానికి సంకేతం. కరీంనగర్‌లోని చైతన్యపురిలో కార్యాలయం సమీపంలో ఇంటిని ఎంచుకోవడం, ఆయన స్థానికులతో సన్నిహితంగా ఉండాలనే సంకల్పాన్ని చాటుతుంది. కేంద్ర మంత్రిగా ఆయన కావాలనుకుంటే ఢిల్లీలో కూడా ఇంటిని కొనుగోలు చేయగలరు. హైదరాబాద్‌లో అయినా కొనుగోలు చేయవచ్చు. కానీ తాను పుట్టిన గడ్డకు, తనకు రాజకీయ భిక్ష పెట్టిన కరీంనగర్‌కు ప్రాధాన్యం ఇచ్చారు. స్థానికతకు పెద్దపీట వేశారు. ఈ నిర్ణయం ఆయన కుటుంబ జీవితంలో కొత్త దశను సూచిస్తూ, సామాన్య ప్రజలతో ఆయన అనుబంధాన్ని మరింత బలపరుస్తుంది.

# వరంగల్ కాంగ్రెస్ లో ఆగని మంటలు



వరంగల్ జూన్ 25,ఓరుగల్లు కాంగ్రెస్ లొల్లి నెక్స్ట్ లెవల్‌కు చేరింది. ఏ స్థాయికి అంటే పార్టీలో ఉంటే కొండా దంపతులన్నా ఉండాలి. లేకపోతే మేమైనా ఉండాలన్నట్లుగా పట్టుబడుతున్నారట ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. కొండా సురేఖ దంపతుల ఆధిపత్యాన్ని కంట్రోల్ చేయకపోతే తాము పార్టీలో ఉండలేమని తేల్చి చెప్పారట. పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ను కలిసిన నేతలు..కొండా దంపతులు కావాలో లేక తాము కావాలో తేల్చాలని కోరారట.ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, నాగరాజు, కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి గంపగుత్తగా..మీనాక్షికి ఫిర్యాదు చేశారట. కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తలదూరుస్తూ, అడ్డగోలుగా మాట్లాడుతూ వివాదాలు సృష్టిస్తున్నారని కంప్లైంట్ ఇచ్చారట. కొండా దంపతులతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా.. రాతపూర్వకంగా రాసిచ్చారటఆ తర్వాత వరంగల్ కాంగ్రెస్ పంచాయితీపై పీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లురవితో డిస్కస్ చేశారట మీనాక్షి. వరంగల్ నేతల మధ్య విభేదాలపై విచారణ జరిపి రిపోర్ట్ ఇవ్వాలని సూచించారట. వరంగల్‌కే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో నేతల మధ్య ఎక్కువగా విభేదాలున్నాయనే అంశంపైనా ఆమె వివరాలు అడిగినట్లు తెలుస్తోందివరంగల్‌కు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీతో పాటు పలువురు నేతలు మీనాక్షి నటరాజన్‌కు, క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లురవికి తమపై ఫిర్యాదు చేసిన నేపథ్యంలో..తగిన సమాధానం ఇచ్చేందుకు కొండా దంపతులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. తనపై ఎమ్మెల్యేలు దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెవిలో వేసినట్లు సమాచారం. అవసరమైతే మీనాక్షి నటరాజన్‌ను కూడా కలిసే యోచనలో ఉన్నారట కొండా దంపతులు.పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లురవికి కూడా లిఖిత పూర్వకంగా తమ వెర్షన్ తెలియజేసేందుకు రెడీ అవుతున్నారట. లేటెస్ట్ ఇష్యూకు సంబంధించి కొండా దంపతులు..పార్టీలోని సీనియర్ లీడర్లతో టచ్‌లో ఉన్నట్లు టాక్. కాంగ్రెస్‌లో చేరిన టీడీపీ నేతలు..తమ సాయంతో ఎమ్మెల్యేలుగా గెలిచి తమపై కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని పార్టీలోకి కీలక నేతలకు ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ ఇస్తున్నారట కొండా దంపతులు. సేమ్‌టైమ్ కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పిస్తే..ఆ స్థానంలో జిల్లా నుంచి సీనియర్లలో ఎవరో ఒకరికి అవకాశం వస్తుందని కుట్ర చేస్తున్నారని కూడా కొండా దంపతులు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లబోతున్నారట.గతంలో టీడీపీలో పని చేసి..ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా కంటిన్యూ అవుతున్న వారంతా టీమ్‌గా ఏర్పడి తమపై కుట్ర చేస్తున్నారనేది కొండా దంపతుల వాదన. సీఎం కోటరీతో కలిసి కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి చేస్తున్న మంత్రాంగమంతా తమకు తెలుసని అంటున్నారట. ఈ విషయాలను ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లాంటి నేతలకు ఎప్పటికప్పుడు చేరవేస్తున్నారట కొండా దంపతులు. ముందు నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్లతో సంప్రదింపులు జరుపుతూనే..పార్టీ అధిష్టానం పెద్దల దగ్గర తమ వాదనను బలంగా వినిపించేందుకు రెడీ అవుతున్నారట. కొండా వర్సెస్ ఎమ్మెల్యేల ఇష్యూలో ఎవరు పైచేయి సాధించబోతున్నారు? ఈ పంచాయితీని కాంగ్రెస్ పెద్దలు ఎలా తెంచబోతున్నారో చూడాలి.

# మత్తుతో యువత బంగారు భవిష్యత్తు చిత్తు

## -నేడు అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం

అనేక కారణాల వల్ల మాదక ద్రవ్యాల వినియోగం విద్యార్థుల్లో, యువతలో చాప కింద నీరులా విస్తరిస్తోంది. చాలామంది మద్యం, సిగరెట్లు, గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారు. తద్వారా తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఆ మత్తులో చెడుమార్గంలో పయనిస్తూ ఇటు కుటుంబానికి, అటు సభ్య సమాజానికి తీవ్ర నష్టం చేకూరుస్తున్నారు. చిన్న వయస్సులోనే మత్తు పదార్థాలకు అలవాటుపడి చదువును పాటు చేసుకుంటున్నారు. ఉత్సాహంతో ఉరకలెత్తాల్సిన యువ జవసత్వాలు సన్నగిల్లి యవ్వనంలోనే శారీరకంగా, మానసికంగా నిర్వీర్యమైపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా జూన్ 26న అంతర్జాతీయ అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఏర్పడు దుష్ఫలితాలు గురించి, అక్రమ రవాణాను అరికట్టడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్యోద్దేశ్యం.ప్రపంచవ్యాప్తంగా ది యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ (యూఎన్ఓడిసి) ఈ రోజున మత్తు పదార్థాల వల్ల ఏర్పడే సమస్యల పట్ల చైతన్యం కోసం అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 7, 1987న చేసిన తీర్మానం 42/112 ద్వారా ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీని అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది. ఈ తీర్మానం 1987 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డ్రగ్ అబ్యూస్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ నివేదిక ఇతర అంశాల పై మరికొన్ని చర్యల కోసం సిఫార్సు చేసింది.1987 నుంచి ఐక్యరాజ్యసమితి ప్రపంచ వ్యాప్తంగా మాదకద్రవ్యాలను అరికట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దేశ దేశాల ప్రభుత్వాలను ఈ మహమ్మారి వ్యాప్తి గురించి హెచ్చరిస్తోంది. మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా ప్రపంచమంతటా కార్యక్రమాలు జరుపుకోడానికి జూన్26వ తేదీన ఐరాస సర్వప్రతినిధి సభ 1987లో మొట్టమొదటిసారిగా తీర్మానించింది. మాదకద్రవ్యాల ఉచ్చులో పడకుండా మానవాళిని రక్షించేందుకు, మాదకద్రవ్యాల వాడకం లేని సమాజాన్ని సృష్టించేందుకు గాను ప్రమాణం చేసే లక్ష్యంతో జూన్26ను అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినంగా ఐరాస ప్రకటించింది. ప్రతి ఏటా జూన్26న ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాలను స్వాధీనపర్చుకుని దేశ దేశాల్లో బహిరంగంగా వాటిని తగులబెట్టడం, బహిరంగ సభలు, ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యపర్చడం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడం వంటి చర్యలను పెద్ద ఎత్తున ఐరాస ప్రోత్సహిస్తోంది..టీనేజ్ పిల్లలు డ్రగ్స్ వైపు మొగ్గు చూపటంలో ప్రధానంగా నెగెటివ్ కుటుంబ వాతావరణం కూడా ఒక ముఖ్యకారణం. తల్లిదండ్రులు ఘర్షణతో ఉన్నా, పిల్లలతో మంచి అనుబంధం ఏర్పర్చుకోకపోయినా, ఆత్మీయంగా వారితో సమయం గడపకపోయినా 'మనం పట్టని తల్లిదండ్రుల' కంటే 'మనకు కిక్ ఇచ్చే డ్రగ్స్ మేలు' అనే భావనలో భ్రష్ట సాంగత్యాల్లోకి పిల్లలు వెళ్తుంటారు. చదువుతోపాటు క్రీడలు, కుటుంబ సభ్యుల మధ్య అన్యోన్యత, బంధుమిత్రులు, క్రమశిక్షణల ఆర్థిక పరిస్థితి, భావోద్వేగాలకు అయిన వారు ఉన్నారన్న భరోసా, విలువలు ఏదో ఒక ఆత్మీయ ఆలంబన వంటివి టీనేజ్ పిల్లల రోజువారీ జీవనంలో ఉంటే వారు డ్రగ్స్ బారిన ఏమాత్రం పడరు.

# 6 నెలల్లో 122 అవినీతి అధికారులు

హైదరాబాద్, జూన్ 25, తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు అక్రమార్కులపై దృష్టి సారించారు. ఏసీబీ అధికారులు ఎన్నడూ లేని విధంగా ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో అక్రమార్కులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తున్నారు. గత 6నెలల్లోనే 122కేసులు నమోదు చేసి, వందలా మందిని కటకటాలపాలు చేశారు ఏసీబీ అధికారులు. లంచగొండి అధికారులపై మరింత దూకుడుగా వ్యవహరిస్తూ వరుస కేసులు, విచారణలతో ముచ్చెమటలు పట్టిస్తున్నారు.తెలంగాణలో ఏసీబీ అధికారులు గత ఏడాది 2024లో మొత్తం 129 ట్రాప్ కేసులు నమోదు చేస్తే, ఈ ఏడాది 6 నెలలు పూర్తికాక ముందే ఈ సంఖ్య 122కు చేరుకోవడం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. రాష్ట్రంలో సగటున ప్రతి 3 రోజులకు 2 కేసుల చొప్పున నమోదవుతున్నాయి. ఏసీబీ అధికారులు కేసులు నమోదు చేస్తున్న లంచావతారులు ఏమాత్రం జంకడం లేదు. గత కొన్ని రోజులుగా అక్రమార్కులు వరుసబెట్టి ఏసీబీకి పట్టుబడుతున్నారు. తెలంగాణ ఏసీబీ ఈ స్థాయిలో విరుచుకుపడటం ఈ మధ్యకాలంలో ఇదే మొదటిసారి.. అందుకే కేసుల సంఖ్య గణనీయంగా నమోదవుతోంది. ఏసీబీ అధికారుల సత్వర స్పందనతో బాధితుల్లో సైతం నమ్మకం కుదురుతోంది. దీంతో బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు కూడా పెరుగుతున్నాయి.అయితే ఏసీబీ అధికారుల అధికారిక టోల్‌ఫ్రీ నంబర్ 1064తోపాటు 94404 46106 వాట్సప్ నంబరు, ఫేస్‌బుక్, ఎక్స్ లాంటి సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్స్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే సౌలభ్యం ఉంది. ప్రజల్లో టెక్నాలజీ వినియోగం పెరగడం కూడా ఫిర్యాదులు ఎక్కువ సంఖ్యలో రావడానికి కారణంగా మారింది. సమాచారం రాగానే అధికారులు తొలుత అసలైనద కదా బాధితున్ని నిజంగానే లంచం డిమాండ్ చేశారా..! లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అని నిర్ధారించుకుంటారు. ఎందుకంటే తమకు పడని అధికారులపైనా బాధితుల ముసుగులో ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. మరోవైపు చాలా సందర్భాల్లో బాధితులే ఫోన్, వీడియో రికార్డింగులు వంటివి సమర్పిస్తున్నారు. కొంతమంది లంచావతారులైతే యూపీఐ ద్వారానే ఆమ్యామ్యాలు స్వీకరిస్తూ అడ్డంగా దొరికిపోతున్నారు. బాధితులు సమర్పించిన ఇలాంటి ఆధారాలను మరోమారు పునఃపరిశీలించిన తర్వాతే ఏసీబీ అధికారులు రంగంలోకి దిగుతున్నారు. గతంలో ఒక ఫిర్యాదును నిర్ధారించుకొని లంచం అడిగిన ఉద్యోగిని పట్టుకోవడానికి సగటున వారం నుంచి పది రోజులు పట్టేది. ఇప్పుడది మూడు నాలుగు రోజులకు తగ్గింది.ఏసీబీకి వచ్చే ఫిర్యాదుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో అందుకు తగ్గట్టుగానే స్పందించేందుకు ఏసీబీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉండటంతో మరింత మంది సిబ్బందిని సమకూర్చుకునేందుకు ఏసీబీ అధికారులు ప్రయత్నిస్తున్నారు.రాష్ట్రంలో ఏసీబీ దాడులు జరుగుతూ అధికారులు పట్టుబడుతున్నా.. అవినీతి అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. ప్రతి పనికి ఓ రేటు కట్టి మరి లంచం మా హక్కు అన్నట్లు మితిమీరి వ్యవహరిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో తహసీల్దార్ అయితే వెయ్యి తక్కువ అయ్యాయని రైతును పీడించుకు తిన్నాడు. తహసీల్దార్ రాజారావు వసూళ్ల దందా, అంతా ఇంతా కాదు. తహసీల్దార్ కార్యాలయం కేంద్రంగా లంచం డిమాండ్, తన ఛాంబర్ లో రైతు నుండి ఐదు వేలు లంచం తీసుకుంటున్న వీడియో వైరల్ అవుతోంది. పాస్ బక్ లో పేరు మార్పు కోసం లంచం డిమాండ్ చేసిన తహసీల్దార్ రాజారావు రైతు వద్ద ఐదు వేలు తీసుకుంటూ ఇంతేనా అంటు రైతుతో సంభాషణ, గుంటకు వెయ్యి చొప్పున ఇవ్వాల్సిందే అంటూ పట్టు బట్టాడు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో తన కార్యాలయమే కేంద్రంగా చేసుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడు తహసీల్దార్ రాజారావు.

# కూటమి కాన్ఫిడెన్స్ లెక్కంటో...




విజయవాడ, జూన్ 25, ఏపీ పాలిటిక్స్‌లో మళ్లీ జగన్ వర్సెస్ పవన్ ఎపిసోడ్ ఇంట్రెస్టింగ్‌గా మారుతోంది. ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరకు ఆ ఇద్దరి మధ్య నెక్స్ట్ లెవల్‌లో మాటల యుద్ధం కొనసాగింది. ఇక ఏడాదిగా చూస్తే జగన్, పవన్ మధ్య అప్పుడప్పుడు డైలాగ్ వార్ నడుస్తున్నా ఇష్యూ బేస్డ్‌గా మాట్లాడి అక్కడితో వదిలేస్తున్నారు. ఇప్పుడు మరోసారి జగన్, వైసీపీపై పవన్ కౌంటర్లు వేస్తుండటంతో రాజకీయం వేడి రాజుకుంటోంది. జగన్ రెంటపాళ్ల పర్యటనలో ప్లకార్డులు, ఆ తర్వాత ఆయన కామెంట్స్‌తో పొలిటికల్ హీట్ పెరిగింది. వైసీపీ, జగన్ టార్గెట్‌గా పవన్ స్ట్రాంగ్ వార్నింగే ఇచ్చారు. తొక్కి నార తీస్తామని, మక్కెలు విరగగొట్టి కూర్చోబెడతామంటున్నారు పవన్. అసాంఘిక శక్తులను ఏరివేస్తామన్నారు. రోడ్డెక్కి పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే అసలు ఊరుకోమంటున్నారు. గొంతు కోస్తామని అంటే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. సరదాగా ఇక్కడ ఎవరూ కూర్చోలేదంటున్న పవన్..అధికారంలో ఉన్నపుడు అరాచకాలు సృష్టించారని ఇపుడు కూడా అలాగే చేద్దామనుకుంటే లైట్ తీసుకునే ముచ్చటే లేదంటున్నారు.అంతే కాదు కూటమి ఐక్యతకు తాను ప్రాధాన్యత ఇస్తానని 20 ఏళ్లు కూటమే అధికారంలో కొనసాగుతుందని క్లారిటీగా చెబుతున్నారు పవన్. మళ్లీ జగన్ ప్రభుత్వం రానే రాదు..తాను మాట ఇస్తున్నానంటున్నారు పవన్. కనీసం పదిహేనేళ్లు కూటమి పవర్‌లో ఉంటుందని భరోసా ఇస్తున్నారు.అటు సీఎం చంద్రబాబు మాట తీరులోనూ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలకు వాస్తవాలు చెప్పాలనే ఆలోచన బాబు ప్రసంగాల్లో స్పష్టమవుతోంది. అన్నీ చేసేశామని చెప్పటం లేదు కానీ..ఊహించిన దానికంటే ఎక్కువగా..చెప్పనివి కూడా చేశామని మాత్రం చెప్పగలను అంటున్నారు చంద్రబాబు. కూటమి అధికారంలోకి వచ్చాక ఎక్కడ ప్రయాణం మొదలైందో..ఏడాదిలో ఏం సాధించామో ప్రజలే విశ్లేషించుకోవాలని కోరుతున్నారు.అయితే అటు చంద్రబాబు, ఇటు పవన్ మాటల్లో అయితే వైసీపీ మళ్లీ అధికారంలోకి రాదనే భావన స్పష్టంగా కనిపిస్తోంది. దీని వెనుక మర్మమేంటన్న దానిపై మాత్రం పెద్దఎత్తున డిస్కషన్ జరుగుతోంది. ఇప్పటికే సూపర్ సిక్స్ స్కీమ్‌లలో చాలావరకు అమలు చేశారు. ఇంకా ఒకటో, రెండో స్కీమ్‌లు పెండింగ్‌లో ఉంటే..వాటిని ఎప్పటి నుంచి ఇంప్లిమెంట్ చేస్తామో షెడ్యూల్ కూడా ప్రకటించేశారు.ఇక రోడ్లు బాగు చేశారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు ఫోకస్ పెడుతున్నారు. పైగా వైసీపీ వ్యవహరిస్తున్న తీరు తమకు ప్లస్ పాయింట్ గా మారుతుందని భావిస్తున్నారట కూటమి పెద్దలు. అపోజిషన్‌లో ఉన్నప్పటికీ అరాచకాలు, అడ్డగోలు మాటలు.. మాట్లాడుతున్నారని. .వైసీపీని ప్రజలు ఓడించింది అందుకని..రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటమి తప్పదని అంచనా వేస్తున్నారట కూటమి లీడర్లు.ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న స్కీమ్‌లు.. ఇప్పటికీ ప్రజల్లో వైసీపీపై వ్యతిరేకత ఉందన్న నమ్మకం..కూటమి ఐక్యతే తమను తిరిగి మళ్లీ మళ్లీ నిలబెడుతుందని నమ్ముతున్నారట కూటమి అగ్రనేతలు. మొన్నటి ఎన్నికలకు ఇప్పటికి కూటమికి మైలేజ్ పెరిగిందని..చంద్రబాబు పాలనపై ప్రజలకు నమ్మకం ఉందని భరోసాగా ఉన్నారట. అందుకే వైసీపీ మళ్లీ రానే రాదన్న గట్టి నమ్మకంతో ఉన్నారట పవన్. పైగా మళ్లీ కూటమిగా వెళ్తామని చెప్పడం ద్వారా పబ్లిక్ మూడ్‌ను మరింతగా తమవైపునకు తిప్పుకునే స్కెచ్ వేస్తున్నారని అంటున్నారు. అయితే పవన్ మాటలను లైట్ తీసుకోలేమని అంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు. సేమ్‌టైమ్ పవన్ అంత నమ్మకంతో చెప్తున్నారంటే కూటమి దగ్గర ఫ్యూచర్ ప్లాన్స్ ఉండే ఉంటాయంటున్నారు. ఎలక్షన్స్ ముందు ఫాలో అయ్యే స్ట్రాటజీ.. స్కీమ్‌ల ఇంప్లిమెంటేషన్ కూడా అంతా పక్కా స్కెచ్ ప్రకారమే చేసుకుంటూ వస్తున్నారని చెప్పుకొస్తున్నారు. పవన్ మాటలు నిజం అవుతాయా? జగన్ ఒంటరి పోరు ఆయన్ను తిరిగి నిలబెడుతుందా? అనేది చూడాలి.

# అఖండ గోదావరికి శ్రీకారం

రాజమండ్రి, జూన్ 25, అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు జూన్ 26న ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఉదయం 10 గం.లకు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరీ చేతుల మీదుగా శంకుస్థాపన జరుగనుంది. ఇందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.అఖండ గోదావరి ప్రాజెక్ట్ - ముఖ్యమైన వివరాలుశంకుస్థాపన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పనులన్నీ పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువస్తారు.ఏటా దాదాపు 15 -20 లక్షల మంది పర్యాటకులు వచ్చే అవకాశముందని ఏపీ సర్కార్ అంచనా వేస్తోంది.కేంద్ర ప్రభుత్వ పథకం సాస్కి -2024-25 (స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) స్కీమ్ ద్వారా దాదాపు రూ.94.44 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అఖండ గోదావరి ప్రాజెక్టుతో గోదావరి పరివాహక ప్రాంతాలకు కొత్త సొబగులు రానున్నాయి.ఈ నిధులతో చారిత్రక నగరంగా పేరొందిన రాజమహేంద్రవరంలో 127 ఏళ్ల చరిత్ర గలిగి వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన ప్రతిష్టాత్మక హేవలాక్ వంతెన పునర్నిర్మిస్తారు. చారిత్రక, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలకు వేదికగా చేయాలని నిర్ణయించారు.ఇందులో భాగంగా 2.7 కి.మీ ల పొడవైన వంతెనపై 54 స్పాన్‌లు ఉన్నాయి. వీటిలో 25 స్పాన్‌లను అభివృద్ధి చేయాలని ఏపీ సర్కార్ నిర్ణయించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు.హేవలాక్ వంతెన ప్రాంతంలో ఒక్కో స్పాన్ క్రింద ఒక్కో థీమ్ ను ఏర్పాటు చేయనున్నామన్నారు. అందులో రాజమహేంద్రవరం చరిత్ర, ఏపీ చరిత్రను తెలిపే స్పాన్ ఉంటుందన్నారు.జలపాతాలు, గ్లాస్ వంతెనలు, గేమింగ్ జోన్, స్పేస్ థీమ్, అర్బన్ హాట్ క్రాఫ్ట్ బజార్, హ్యాంగింగ్ గార్డెన్స్, హాలోగ్రామ్ జూ, టైమ్ ట్రావెల్, రైల్ మ్యూజియం, ఆక్వేరియం టన్నెల్ లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తారు.ఈ థీమాటిక్ జోన్‌లకు ఆనుకుని సందర్శకులకు అవసరమైన సౌకర్యాలను అందించేలా 10 బఫర్ స్పేస్‌లు ఏర్పాటు చేయనున్నారు.18వ స్పాన్ అనంతరం 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బ్రిడ్జిలంకలో టెంట్ సిటీ ఏర్పాటు చేస్తారు.గోదావరి నది వెంట ఘాట్ లకు వెళ్లేలా బ్రిడ్జి లంక వద్ద బోటింగ్ సౌకర్యం అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి దుర్గేశ్ తెలిపారు. గేమింగ్ జోన్ ఏర్పాటు చేసి పర్యాటకులకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని కల్పిస్తామన్నారు.అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టులో భాగంగా హేవలాక్ వంతెన పక్కనే ఉన్న పుష్కర్ ఘాట్ల అభివృద్ధికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. తొలుత పుష్కర్ ఘాట్ సుందరీకరణ పనులు ప్రారంభించనున్నారు.

అధ్యాత్మిక గమ్యస్థానంగా పుష్కర్ ఘాట్ ను తీర్చిదిద్దుతారు. హేవలాక్ వంతెన, పుష్కర్ ఘాట్ రెండింటిని అనుసంధానించి డైనమిక్ టూరిస్ట్ డెస్టినేషన్ గా తీర్చిదిద్దాలని ఏపీ సర్కార్ భావిస్తోంది.ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తోన్న కడియం నర్సరీలకు మరింత ప్రోత్సాహాన్నిచ్చి ఎక్స్ పీరియన్స్ సెంటర్ గా వృద్ధి చేస్తామని మంత్రి దుర్గేశ్ తెలిపారు. కడియపులంక, పొట్టిలంక మరియు చుట్టుపక్కల నర్సరీల చుట్టూ పర్యావరణ అనుకూల పర్యాటక సౌకర్యాలను అభివృద్ధి చేయనున్నామని చెప్పారు.శ్రీ కోట సత్తమ్మ దేవాలయాన్ని అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా అదనపు యాత్రికుల వసతి గృహాలు ఏర్పాటు చేయనున్నారు. ఆలయ రాజగోపురం ఆధునికీకరించనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.రాజమహేంద్రవరానికి జీవనాడి అయిన గోదావరి కాలువను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నామన్నారు. గోదావరి హారతి ఘాట్ ను ఏర్పాటు చేయనున్నామన్నారు.శాస్కి (స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) స్కీమ్ ద్వారా రూ.94.44 కోట్లతో అఖండ గోదావరి, రూ.75.91 కోట్లతో గండికోట ప్రాజెక్టుల అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నారు

# రెండు కుటుంబాల కలయిక...

ఒంగోలు, జూన్ 25, రాజకీయాల కోసం కుటుంబాలు అడ్డగోలుగా చీలిపోతుంటాయి. ఇది గతంలో చాలా సార్లు చూశాం కూడా. తాజాగా ఏపీలో సోదరుడు జగన్మోహన్ రెడ్డితో రాజకీయంగా విభేదిస్తున్నారు షర్మిల. తెలంగాణలో సైతం కేసీఆర్ కుమార్తె కవిత తన సోదరుడు కేటీఆర్ ను విభేదించినట్టు కనిపించారు. అయితే రాజకీయాలు అన్నాక కుటుంబాలు విభేదాలు రావడం సర్వసాధారణం. ఈ విషయంలో నందమూరి తారక రామారావు కుటుంబం చక్కటి ఉదాహరణ. ఎన్టీఆర్ అల్లుళ్ళు రాజకీయంగా చాలా విభేదించుకున్నారు. కానీ ఇప్పుడు అంతా కలిసి పోయారు. మొన్నటికి మొన్న తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు పుస్తకావిష్కరణకు హాజరయ్యారు చంద్రబాబు. తమ మధ్య ఉన్న విభేదాలు గతం గతః అన్నట్టు విడిచి పెట్టేశారు. ఇప్పుడు తాజాగా నారా లోకేష్ సైతం దగ్గుబాటి కుటుంబంతో చట్టపట్టాలేసుకొని తిరుగుతుండడం విశేషం. తాజాగా దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుమారుడు ఏర్పాటుచేసిన నూతన పాఠశాలను తన పెద్దమ్మ పురందేశ్వరి తో కలిసి ప్రారంభించారు నారా లోకేష్.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో పనిచేశారు దగ్గుబాటి వెంకటేశ్వరరావు. ఆ విషయంలో చంద్రబాబు కంటే ఆయనే సీనియర్. 1983 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు చంద్రబాబు. అప్పటివరకు ఉన్న కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి టిడిపిలోకి వచ్చారు. అంతకు ముందు నుంచే దగ్గుబాటి వెంకటేశ్వరరావు పనిచేస్తూ వస్తున్నారు. అయితే తెలుగుదేశం పార్టీలో ఇద్దరి మధ్య గ్రూపులు నడిచేవి. కానీ 1995లో టిడిపి సంక్షోభ సమయంలో చంద్రబాబుకు అండగా నిలబడ్డారు దగ్గుబాటి వెంకటేశ్వరరావు. టిడిపిని స్వాధీనం చేసుకున్న తర్వాత.. చంద్రబాబు సీఎం అయ్యాక వారి మధ్య విభేదాలు పతాక స్థాయికి చేరాయి. దీంతో దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పురందేశ్వరి దంపతులు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు.కాంగ్రెస్ పార్టీ నుంచి దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేగా, పురందేశ్వరి కేంద్రమంత్రిగా పనిచేశారు. అయితే 2014లో రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ పతనం అయింది. దీంతో పురందేశ్వరి బిజెపిలో చేరారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాజకీయాలకు దూరమయ్యారు. క్రమేపి ఆ రెండు కుటుంబాల మధ్య ఉన్న విభేదాలు తగ్గుముఖం పడుతూ వచ్చాయి. 2019 నుంచి 2024 మధ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో ఈ రెండు కుటుంబాలు రాజకీయంగా ఇబ్బంది పడ్డాయి. దీంతో మరింత దగ్గరయ్యాయి. బిజెపిలో చేరిన పురందేశ్వరి రాష్ట్ర అధ్యక్షురాలయ్యారు. 2024 ఎన్నికల్లో అదే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు వెనుక పురందేశ్వరి కృషి ఉందన్న టాక్ కూడా ఉంది. ఈ పరిణామ క్రమంలో రెండు కుటుంబాల మధ్య సయోధ్య పెరిగింది. దీంతో అంతా రాజకీయంగా కలిసి పనిచేసిన పరిస్థితి కనిపిస్తోంది.ప్రస్తుతం నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ బాధ్యతలు చూస్తున్నారు. త్వరలో ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించడం తథ్యం. ఇటువంటి పరిస్థితుల్లో దగ్గుబాటి కుమారుడు హితేష్ చెంచురాం సైతం పొలిటికల్ ఎంట్రీ ఇస్తారని ప్రచారం నడుస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఆయన ఒక సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేశారు. ఆ స్కూల్ ను ప్రారంభించారు నారా లోకేష్. వచ్చే ఎన్నికల నాటికి చెంచు రామ్ పొలిటికల్ ఎంట్రీ ఇవ్వాలని చూస్తున్నారు. అయితే అది తల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ ద్వారానా.. లేకుంటే తెలుగుదేశం పార్టీ ద్వారానా అన్నది తెలియాల్సి ఉంది. మొత్తానికైతే ఆ కుటుంబాల మధ్య ఉన్న విభేదాలు తగ్గిపోయాయి. అయితే ఈ విషయంలో చంద్రబాబుతో పాటు లోకేష్ వ్యవహరించిన తీరు మాత్రం అదుర్స్.

## అనధికార ప్రెస్, పోలీసు స్టిక్కర్లపై పోలీసుల కొరడా

తిరుపతి,జిల్లా వ్యాప్తంగా పోలీసులు అనధికారికంగా ప్రెస్, పోలీసు స్టిక్కర్ వేసుకున్న వాహనదారుల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.అనధికారికంగా కార్లు, ద్విచక్ర వాహనాలపై ప్రెస్, పోలీస్ స్టిక్కర్ వేసుకుంటే అలాంటి వారి పై చర్యలు తీసుకుంటామని హెచ్చింరారు.అనధికారికంగా ప్రెస్, పోలీసు స్టిక్కర్లు వేసుకున్న ప్రెస్ 2 వాహనాలు, పోలీసు 9 మంది వాహనదారులకు మొదటి తప్పు గా పరిగణలోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు.తిరుపతి జిల్లాలో కొందరు జర్నలిస్టులు, పోలీసులు కాకున్నా తమ వాహనాలపై ప్రెస్, పోలీస్ అని స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్నట్లు సమాచారం వచ్చింది. ప్రెస్, పోలీస్ విధులతో సంబంధం లేనివారు వాహనాలపై స్టిక్కర్లను అతికించుకోవడం చట్టపరపరంగా నేరం. ఇక నుండి ఎవరైన ప్రెస్, పోలీసు స్టిక్కర్స్ గుర్తింపు కార్డులు లేకుండా వేసుకుని తిరిగే అలాంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు వారు నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన వారి వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు.

# కాడెద్దులకు మారిన గిరిజనులు

విశాఖపట్టణం, జూన్ 25,రైతులు పొలం పనులు చేయాలంటే దుక్కి దున్నాలి. దుక్కి దున్నాలంటే ఎద్దులతో పని. కానీ తమ ఎద్దులు, ఆవులను బెంగాల్ టైగర్ చంపడంతో, పరిహారం అందకపోవడంతో రైతు కుటుంబాలే కాడెద్దులుగా మారి దుక్కి దున్నుతూ నిరసన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం రొంపిల్లి పంచాయతీ పరిధిలో ఈ సీన్ కనిపించింది. అన్నదాతల కష్టాలు చూసిన వారు ప్రభుత్వం వారికి అండగా నిలవాలని, వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.అల్లూరి జిల్లా అనంతగిరి మండలం రొంపిల్లి పంచాయతీ బూరిగ. చిన్నకోనిల గ్రామాల్లో గిరిజన ఆదివాసి రైతులు సోముల పైడమ్మ, సోముల చిన్న గంగమ్మ, కోటపర్తి గంగులు, కరాసి లచ్చమ్మ, బూరిగ గౌరమ్మ లి/0 ధర్మయ్యలకు చెందిన 3 ఆవులు, 4 ఎద్దులు 2023 జనవరి మొదటి వారంలో అడవిలో మేతకు వెళ్లాయి. ఆ సమయంలో బెంగాల్ టైగర్ దాడి చేసి వారి ఆవులు, ఎద్దులను చంపింది. ఈ విషయంపై అనంతగిరి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాక్. ఔనీ. 492/2022/తాం. 8-2-2023 న పులి చంపేసిందని నిర్ధారించారు. పాడేరు డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ కు ఆవుల మృతిపై నివేదిక సైతం పంపించారు. ఫారెస్ట్ అధికారులు వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇస్తామని చెప్పారు. నేటికీ మూడు సంవత్సరాలు గడుస్తున్నా చనిపోయిన తమ ఎద్దులకు, ఆవులకు సంబంధించి రావాల్సిన నష్ట పరిహారం రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే తమది వ్యవసాయ ఆధారిత కుటుంబం. ఎద్దులు, ఆవుల ద్వారానే దున్నుతూ పొలం సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఎద్దులు కొనుక్కోవాలంటే సంతలకు వెళ్లి కనీసం జత ఎద్దులకు లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. అంత డబ్బులు మా దగ్గర లేవు. దీంతో మా వ్యవసాయ పనులు సాగాలంటే తామే స్వయంగా నాగలి పట్టి కాడెద్దులుగా మారి పొలాన్ని దున్నుతూ నిరసన వ్యక్తం చేశారు. ఐటిడిఏ ఖనీ, అల్లూరి జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పులి చంపేసిన తమ దుక్క ఎద్దులు, ఆవులకు ఫారెస్ట్ అధికారుల ద్వారా నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. రొంపిల్లి బీట్ ఆఫీసర్ కు పలుమార్లు తమకు రావాల్సిన నష్ట పరిహారం కోసం అడిగారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిధులు వస్తే ఇస్తామని వారు చెబుతున్నారు. మూడు ఏళ్లు గడిచినా తమకు నష్ట పరిహారం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో ఎద్దులు లేక, వ్యవసాయం చేయలేకపోతున్నాం.. పూట గడవటం కష్టంగా మారిందని వాపోయారు. తక్షణమే అల్లూరి జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని నష్ట పరిహారం ఇప్పించాలని కోరారు. నెల రోజుల్లో తమకు రావాల్సిన నష్ట పరిహారం ఇవ్వకపోతే కనుక అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ ఎదుట నాగళ్లతో తాము కాడెద్దులుగా దుక్కు దున్నుతూ ఆందోళనకు దిగుతామని చెప్పారు. బాధిత గిరిజన రైతులకు వెంటనే పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందరావు డిమాండ్ చేశారు.

# విశాఖలోనే భారీగా ఐటీ జాబ్స్..

విశాఖపట్టణం, జూన్ 25, విశాఖపట్టణం మధురవాడ పేరు వినిపిస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. సాధారణంగా శాంతంగా ఉండే ఈ ప్రాంతం, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతోంది. అక్కడ ఎలాంటి మలుపు తిరిగిందంటే.. పెద్ద ఎత్తున ఉద్యోగాలు, అంతర్జాతీయ కంపెనీ, కోటి రూపాయల పెట్టుబడులు అన్నీ ఒకే వేదికపైకి వచ్చాయి. ఇక్కడి యువతకు ఇదొక భారీ గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. విశాఖపట్నం జిల్లా మధురవాడ ప్రాంతంలోని సర్వే నంబర్లు 394, 395, 396, 397లలో ఉన్న మొత్తం 22.19 ఎకరాల భూమిని ఎకరానికి ఒక ప్రముఖ ప్రైవేట్ కంపెనీకి అప్పగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది మామూలు భూమి కేటాయింపు కాదు దీని వెనక ఉంది భారీ స్థాయిలో ఐటీ పెట్టుబడి, లక్షల రూపాయల రాబడి, వేల మందికి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నది ప్రభుత్వ వాదన. ఈ భూమిని పొందబోతున్న సంస్థ పేరు కాగ్నిజెంట్ ఐటీ రంగంలో ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన కంపెనీ. విశాఖపట్నంలో వారు ఏర్పాటు చేయబోయే కేంద్రం ద్వారా రూ. 1582.98 కోట్లు విలువైన పెట్టుబడి రానుంది. ఇది ఎక్కడినుంచైనా ఒక మేజర్ ఇన్వెస్ట్‌మెంట్ అనే చెప్పాలి. ఈ ప్రాజెక్టు ద్వారా 8000 మందికి ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. ఉద్యోగాలంటే కేవలం కంప్యూటర్ బేసిక్ జాబ్స్ అనుకోవద్దు.. ఇందులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, డేటా అనలిస్టులు, టెక్నికల్ సపోర్ట్, మేనేజ్‌మెంట్ వంటి విభాగాల్లో అవకాశాలు వస్తాయన్న మాట. అంటే విశాఖ, ఆంధ్రప్రదేశ్ యువతకు ఇది నేరుగా ఉపాధి అవకాశాలను దరికి చేర్చనుంది. ఈ ప్రాజెక్టును 2024-25 కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ పాలసీ ద్వారా పెట్టుబడిదారులకు భూమి, మౌలిక సదుపాయాలు, పన్ను సడలింపులు, విద్యుత్, నీటి సరఫరా వంటి అవసరాల్లో ప్రభుత్వ సహకారం లభిస్తుంది. అంటే ఇందులో ప్రభుత్వ రోల్ కేవలం భూమి ఇవ్వడమే కాదు, పూర్తి ప్రోత్సాహాన్ని అందించడమనే చెప్పాలి. ఈ ప్రతిపాదనకు తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అర్థం ఏంటంటే.. ఇక ఈ ప్రాజెక్ట్ ప్రభుత్వ అధికారిక మద్దతుతో ప్రారంభం కాబోతోంది. ఇది విశాఖపట్నానికి, ముఖ్యంగా మధురవాడకు ఐటీ కేంద్రంగా రూపం తీసుకునే అవకాశం. ఇదే కాకుండా, కంపెనీ ఏర్పాటు చేసిన తర్వాత చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు జోరుగా పెరుగుతాయి. ప్రైవేట్ స్కూల్స్, ట్రైనింగ్ సెంటర్లు, హోటల్స్, ట్రాన్స్‌పోర్ట్, చిన్న వ్యాపారాలు ఇవన్నీ బాగా అభివృద్ధి చెందుతాయి. అంటే ఇది కేవలం ఉద్యోగాలకే కాదు, ప్రాంత అభివృద్ధికీ బీజం వేస్తుందన్నమాట. ఈ ప్రకటనపై ఇప్పటికే విశాఖపట్నంలో యువతలో ఉత్సాహం కనిపిస్తోంది. మనం బెంగుళూరు వెళ్ళకుండా ఇక్కడే జాబ్ దొరకాలంటే ఇదే ఆరంభం అనే భావన కూడా కలుగుతోందని టాక్. ఐటీ స్టూడెంట్స్, ట్రైనింగ్ సెంటర్లు, ఇంజనీరింగ్ కాలేజీలు.. అందరూ ఈ అవకాశాన్ని ఎలా వాడుకోవాలా అనే దిశగా ఆలోచిస్తున్నారని చెబుతున్నారు. ప్రభుత్వం కూడా ఇటువంటి పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా రాష్ట్రంలో యువతను ఉద్యోగ రాహిత్యం నుండి బయటపడేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎ, ఎమా రంగాల్లో వందలాది కంపెనీలను ఆకర్షించేందుకు పలు మార్గసూచనలు, నూతన పాలసీలను తీసుకువస్తోంది. ఈ ప్రాజెక్ట్ వాటికి ఒక మైలురాయి అవుతుంది. మధురవాడలో మొదలైన ఈ ప్రయోగం కేవలం భూమి కేటాయింపు కాదని, అది రాష్ట్ర భవిష్యత్తు కోసం వేసిన బలమైన బాట అని చెప్పొచ్చు. వేల మందికి ఉద్యోగం, కోట్లాది పెట్టుబడి, ఐటీ రంగానికి కొత్త కేంద్రం అన్నీ కలిపి ఇది ఒక గేమ్ చేంజర్. ఇక మిగతా జిల్లాలు కూడా ఇదే దిశగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వ ఆలోచనగా విశ్లేషకులు భావిస్తున్నారు

# శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల,తిరుమల శ్రీవారిని బుధవారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి కలిసి దర్శనం చేసుకున్నారు.

పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి వేరువేరుగా స్వామి వారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపం లో అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. టీటీడీ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# లోకేష్ పై ప్రధాని పొగడ్తలు.. టీడీపీలో భయం

విజయవాడ, జూన్ 25, ఏపీలోతెలుగుదేశం పార్టీ కంటే సీనియర్ భారతీయ జనతా పార్టీ. తెలుగుదేశం పార్టీ ఎంట్రీ సమయంలోనే విశాఖ నగరపాలక సంస్థను బిజెపి గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీని ఢీ కొట్టాలంటే బిజెపి అవసరమని గుర్తించారు నందమూరి తారక రామారావు. అప్పటినుంచి ఇప్పటివరకు బిజెపితో అప్పుడప్పుడు తప్ప మైత్రి కొనసాగుతూనే ఉంది. అయితే ఏపీలో టిడిపి బలమైన శక్తిగా ఎదిగింది. కానీ బిజెపి పరిస్థితి మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది. దీనికి కారణం చంద్రబాబు చతురత. చంద్రబాబు ఉన్నంతవరకు బిజెపి ఎంట్రీ అంత ఆషామాషీ కాదు. అదే బిజెపి పూర్తిస్థాయిలో ఎంట్రీ ఇస్తే టిడిపి మనుగడ కష్టం. అందుకే చంద్రబాబు చేతికి టీడీపీ పగ్గాలు వచ్చిన తర్వాత ఆయన ఒక వ్యూహాత్మకంగా వ్యవహరించారు. బిజెపిని నిలువరించారు. అయితే ఇప్పటికిప్పుడు కాకపోయినా.. ఏపీలో మాత్రం బిజెపి బలపడేందుకు తప్పకుండా ప్రయత్నం చేస్తుంది. అది కూడా లోకేష్ ద్వారా వర్కౌట్ చేయాలన్నది ప్లాన్ గా తెలుస్తోంది.గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రధాని మోదీ నారా లోకేష్ కు ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రత్యేకంగా సమావేశాల్లో లోకేష్ ప్రస్తావన తీసుకొస్తున్నారు. పొగడ్తలతో ముంచేత్తుతున్నారు. ఢిల్లీకి ప్రత్యేకంగా ఆహ్వానించి చర్చలు జరుపుతున్నారు. మొన్నటికి మొన్న యోగాంధ్రా వేడుకల్లో లోకేష్ ను ఆశీర్వదించారు. అయితే గతంలో చాలా రాజకీయ పార్టీలు, నేతల విషయంలో ప్రధాని మోదీ ఇలానే వ్యవహరించారు. చాలా చనువు తీసుకున్నారు. అటు తరువాత వారి పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. బిజెపి నుంచి వారికి రాజకీయ ఇబ్బందులు ఎదురయ్యాయి. మహారాష్ట్రలో శివసేన ఠాక్రె ఫ్యామిలీకి, ఉత్తరప్రదేశ్లో బీఎస్పీ మాయావతి, కర్ణాటకలో జేడిఎస్ దేవే గౌడ, తమిళనాడులో అన్న డిఎంకె, ఒడిస్సాలో నవీన్ పట్నాయక్, బీహార్లో నితీష్ కుమార్ వంటి వారిని ఇలానే దగ్గర తీసుకొని దెబ్బేశారు. ఇప్పుడు కూడా లోకేష్ విషయంలో అటువంటి పరిస్థితి ఉంటుందన్న టాక్ ప్రారంభం అయింది.చంద్రబాబు ఉన్నంతవరకు నో డౌట్. ఆయన విషయంలో బిజెపి క్రాష్ చేసే అవకాశం లేదు. ఆ చాన్స్ కూడా ఆయన ఇవ్వరు. ఎందుకంటే చంద్రబాబు గురించి బిజెపికి తెలుసు. అందుకే భవిష్యత్తు అవసరాల దృష్ట్యా లోకేష్ తో సఖ్యతగా ఉన్నారు బిజెపి పెద్దలు. ఒకవేళ భవిష్యత్తులో బిజెపి గ్రాఫ్ తగ్గినా లోకేష్ సేవలను వినియోగించుకోవాలని చూస్తున్నారు. ఒకవేళ గ్రాఫ్ పెరిగినా ఏపీలో అదే లోకేష్ ద్వారా.. అధికార పంపకాలు చేయాలని చూస్తున్నారు. భవిష్యత్తులో లోకేష్ ని సీఎంగా చేయడానికి బిజెపి నుంచి అభ్యంతరం రాదు. కానీ అటు తరువాత మాత్రం పెద్ద ఎత్తున ఆ పార్టీ పావులు కదుపుతుంది. మహారాష్ట్ర ఎపిసోడ్లో అదే జరిగింది. త్వరలో లోకేష్ కు టిడిపి పగ్గాలు అప్పగించాలని చంద్రబాబు భావిస్తున్నారు. టిడిపి మొత్తం లోకేష్ కంట్రోల్లోకి వెళ్తుంది.

# కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ ఆహారాలు అసలే తినొద్దు!



శరీరంలో మూత్రపిండాలు అత్యంత ముఖ్యమైన అవయవం. ఇవి రక్తాన్ని వడపోసి, వ్యర్థపదార్థాలను మూత్ర రూపంలో బయటకు పంపిస్తూ ఉంటాయి. శరీరంలో ద్రవాల సమతుల్యతను, రక్తపోటును నియంత్రిస్తాయి. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయం చేస్తాయి. అటువంటి మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో మూత్రపిండాల వ్యాధులు బాగా పెరుగుతున్నాయి. మూత్ర పిండాలను ప్రభావితం చేసే వాటిలో ఇవే డేంజర్ మూత్రపిండాల ఆరోగ్యం కోసం మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి. మన మూత్రపిండాలను ప్రభావితం చేసే వాటిలో, మూత్రపిండాలను పాడు చేసే ఆహారాలలో ఫాస్ట్ ఫుడ్స్ ఒకటి. మూత్రపిండ ఆరోగ్య నిపుణులు ఫాస్ట్ ఫుడ్స్ మూత్రపిండాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తాయని హెచ్చరిస్తున్నారు. బయట విపరీతంగా ఫాస్ట్ ఫుడ్స్ తినడం మూత్రపిండ సంబంధిత ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నదని చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్స్ లో అనారోగ్యకరమైన కొవ్వులు, చక్కెరలు ఈ పెరుగుతున్న సమస్యను ఎదుర్కొనేందుకు ప్రజల అవగాహన మరియు ఆహార మార్పుల అవసరాన్ని నిపుణులు పదే పదే గుర్తు చేస్తున్నారు. మన శరీరంలో బయట తినే ఫాస్ట్ ఫుడ్స్ అనారోగ్యకరమైన కొవ్వులను, చక్కెరలను చేరుస్తాయని, ఇవి మూత్రపిండాల పనితీరుకు హాని చేస్తాయని చెబుతున్నారు. నూడిల్స్ ,ఎగ్ ఫ్రైడ్ రైస్, చికెన్ ఫ్రైడ్ రైస్, ప్రాసెస్ చేసిన ఆహారాలు, ప్రాసెస్ చేసిన మీట్ వంటివి ఎక్కువ తినడం కిడ్నీల ఆరోగ్యాన్ని పాడుచేస్తాయి. నో బయట స్ట్రీట్ ఫుడ్స్ లో ఉపయోగించే ఆయిల్ కూడా మన శరీర ఆరోగ్యాన్ని పాడుచేసి కిడ్నీల పైన ప్రభావాన్ని చూపిస్తుంది. కనుక మూత్రపిండాల ఆరోగ్యం కోసం ఫాస్ట్ ఫుడ్స్ కు, ప్రాసెస్ చేసిన ఫుడ్స్ కు దూరంగా ఉండాలని వైద్య నిపుణులు సలహా ఇస్తున్నారు. ఫాస్ట్ ఫుడ్స్ లో చెడు కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఊబకాయానికి మరియు మధుమేహానికి దారితీయవచ్చు. ఇవి కిడ్నీ వ్యాధికి ప్రధాన కారణంగా మారింది. కిడ్నీల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త మూత్రపిండాల ఆరోగ్యం కోసం రోజువారి ఆహారంలో పండ్లు, కూరగాయలు మరియు చిరు ధాన్యాలను చేర్చుకోవాలని సలహా ఇస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ద్వారా మూత్రపిండాలను పరిరక్షించుకోవచ్చు అని సూచిస్తున్నారు. ముఖ్యంగా కిడ్నీల ఆరోగ్యం విషయంలో అసలే నిర్లక్ష్యం మంచిది కాదని అంటున్నారు.

# టాటూ ఉన్న వాళ్లు రక్తదానం చేయడం మంచిదేనా..

ప్రస్తుత కాలంలో చాలా మందికి పచ్చబొట్టు పిచ్చి బాగా పెరిగింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఏవేవో టాటూలు వేయించుకుంటున్నారు. టాటూ.. స్టైల్‌గా బాగుంటుందని కొందరి ఫీలింగ్. కానీ, దీని వల్ల రక్తం రంగు మారుతుందని, వాటి వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని చాలా మంది అంటుంటారు. ఇదంతా పక్కన పెడితే టాటూ వేయించుకున్న వాళ్లు రక్తదానం చేయొచ్చా? అనే ప్రశ్న తలెత్తుతుంది. అవును అసలు పచ్చబొట్టు ఉంటే బ్లడ్ డొనేట్ చేయడం మంచిదేనా? దీనిపై ఆరోగ్య నిపుణులు ఏం అంటున్నారో తెలుసు కుందా ం..టాటూ ఉన్నవారు రక్తదానం చేయడం సాధారణంగా మంచిదే, కానీ కొన్ని షరతులు వర్తిస్తాయి. టాటూ వేయించుకున్న తర్వాత మూడు నెలల పాటు రక్తదానం



చేయకూడదు. ఎందుకంటే టాటూ వేయించుకునేటప్పుడు ఉపయోగించే సూదుల ద్వారా సంక్రమించే ఇన్ఫెక్షన్ల నుండి రోగులను రక్షించడం ముఖ్యం. మూడు నెలల తర్వాత, టాటూ వేయించుకున్న ప్రదేశం పూర్తిగా నయం అయితే, టాటూ వేయించుకున్న ప్రదేశం లైసెన్స్ పొందిన టాటూ స్టూడియోలో వేయబడితే మీరు రక్తదానం చేయవచ్చు.టాటూ వేయించుకునేటప్పుడు లైసెన్స్ పొందిన స్టూడియోలను ఉపయోగించడం, స్టెరైల్ సూదులు వాడటం చాలా ముఖ్యం. రక్తదానం చేయడానికి ఇతర సాధారణ అర్హత ప్రమాణాలు కూడా వర్తిస్తాయి. ఉదాహరణకు, మీరు అనారోగ్యంతో ఉంటే లేదా కొన్ని రకాల మందులు వాడుతుంటే, మీరు రక్తదానం చేయడానికి అర్హులు కాకపోవచ్చు. మీరు మీ సమీప రక్తదాన కేంద్రానికి లేదా ఆరోగ్య సంరక్షణ ప్రదాతతో సంప్రదించి, మీ వ్యక్తిగత పరిస్థితికి రక్తదానం చేయడం సురక్షితమేనా అని నిర్ధారించుకోవడం మంచిది.

# బద్ధకానికి కారణమయ్యే ఆహారాలు ఇవే..



మన చుట్టూ ఉన్న వాళ్లలో కొంత మంది చాలా బద్ధకంగా ఉంటుంటారు. ఎలాంటి పని చేయాలన్నా ఉత్సాహం లేకపోవడం, ఏ పనిలోనూ ఫోకస్ పెట్టలేకపోవడం, శారీరకంగా అలసిపోయినట్లుగా కనిపిస్తుంటారు. అయితే ఈ బద్ధకానికి కారణం జీవనశైలి అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అవును, మన అలవాట్లు, మనం తినే ఆహారం.. బద్ధకాన్ని ప్రేరేపిస్తుందట. మనం రోజూ తినే కొన్ని ఆహారాలు శరీరంలో ఉత్సాహాన్ని తగ్గించడంతో పాటు, బద్ధకాన్ని పెంచేలా పనిచేస్తాయట. మరి అవేమిటో ఈ కథనంలో తెలుసుకుందాం..బేకరీ ఐటమ్స్..బేకరీ ఐటమ్స్ బ్రెడ్, కేక్, పఫ్ వంటివి వ్యక్తులను బద్ధకస్తులుగా మార్చేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బేకరీ పదార్థాల్లో అధికంగా ఉండే రిఫైన్డ్ కార్బోహైడ్రేట్లు, షుగర్ శరీరానికి తాత్కాలికమైన శక్తిని ఇస్తాయిగానీ, కాసేపటికే అలిసిపోయిన భావనను కలిగిస్తాయి. ఈ పదార్థాలు మెదడుపై ప్రభావం చూపి బద్ధకాన్ని పెంచుతాయి.అధిక కెఫిన్ తీసుకోవడం..కాఫీ, ఎనర్జీ డ్రింక్స్ తాగితే రిలాక్స్, రిఫ్రెష్ అనిపిస్తుంది. అయితే, ఎక్కువగా తీసుకుంటే మాత్రం నిద్రలేమి సమస్య, మెటబాలిజం మందగించటం వంటి సమస్యలు వస్తాయి. చివరికి శారీరక అలసటకు దారి తీస్తాయి.చెర్రీస్..చెర్రీస్‌లో మెలటోనిన్ పదార్థం ఉంటుంది. ఇది నిద్రకు కారణమయ్యే హార్మోన్‌ను ప్రేరేపిస్తుంది. దీనిని సాయంకాలం, రాత్రి తినడం వల్ల ప్రయోజనం ఉన్నప్పటికీ.. పని చేసే సమయంలో తింటే మాత్రం నిద్రగా, బద్ధకంగా ఫీలవుతారు. అందుకే.. వీటిని సాయంత్రం తర్వాత తీసుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు.ప్రాసెస్డ్ ఫుడ్స్..పాస్తా, పిజ్జా లాంటి ప్రాసెస్డ్ ఫుడ్స్ జీర్ణక్రియను మందగించేందుకు కారణమవుతాయి. వీటిని అధికంగా తినడం వల్ల పనిచేయాలన్న ఉత్సాహం తగ్గుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. ప్రాసెస్ చేసిన ఆహారాలు క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులు, హృదయ సంబంధిత వ్యాధులకు కారణమవుతాయి.వేయించిన పదార్థాలు..నూనెలో బాగా వేయించిన ఆహార పదార్థాలు శరీరాన్ని తక్కువ ఎనర్జీకి పరిమితం చేస్తాయి. ఫ్రైడ్ ఫుడ్స్ తిన్న వెంటనే నిద్ర మత్తుగా అనిపిస్తుంటుంది. బద్ధకాన్ని పెంచుతుంది.బద్ధకాన్ని తగ్గించాలంటే?తాజా పండ్లు, కూరగాయలు తీసుకోండి.శరీరానికి తేలికగా ఉండే ఆహారం, ప్రొటీన్లు తీసుకోండి.పుష్కలంగా నీరు తాగండి. రోజూ 15-30 నిమిషాల వ్యాయామం చేయండి.

# బీపీ చెక్ చేసే వేళ ఇలా అస్సలు చేయద్దు - ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!!

రి బీపీ- రక్తపోటు. ప్రస్తుత కాలంలో సర్వ సాధారణంగా మారుతున్న ఆరోగ్య సమస్య. బీపీ కారణంగా ఎన్నో



ప్రాణాంతకైన ఇబ్బందులు ఉన్నాయి. బీపీ ఎప్పుడూ నియంత్రణలో ఉండటం అవసరం. బీపీ పెరిగినా.. ఉండాల్సిన దాని కంటే తగ్గినా ముప్పు తప్పదు. చాలామందికైతే బీపీ ఉందన్న విషయం కూడా తెలీదు. ప్రతి ఒక్కరూ తరచుగా బీపీ చెక్ చేయించుకోవడం మంచిది. అయితే, బీపీ చెక్ చేసే వేళ జరిగే పొరపాట్లు అసలు సమస్య గుర్తించకుండా నష్టం చేస్తాయి. దీంతో, బీపీ చెక్ చేసే వేళ.. ఖచ్చితంగా కొన్ని జాగ్రత్తలు అవసరం. రక్తపోటు పరీక్ష చేయించుకోవటమే కాదు.. పరీక్ష చేసే సమయంలో కొన్ని పొరపాట్లు అస్సలు చేయకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హై బీపీ విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలి. క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. లేదంటే అది గుండెపోటు, పక్షవాతం లాంటి సమస్యలకు దారితీస్తుంది. బీపీ పరీక్ష ఎంత ముఖ్యమో... బీపీ రికార్డు చేసే సమయం అంతే ముఖ్యం. ప్రధానంగా.. వ్యాయామం, ఒత్తిడి, తీసుకునే ఆహారం, నీళ్లు తాగే విధానం శరీరంలో బీపీ హెచ్చు తగ్గులకు కారణం అవుతుంది. దీంతో, తోచిన సమయంలో కాకుండా వైద్యులు సూచించిన సమయం లోనే బీపీ చెక్ చేయించుకోవాలి. తొలి రక్తపోటు (బీపీ) రీడింగ్‌కు పొద్దున నిద్ర లేచిన అర్ధగంట తర్వాత సమయం సరైనదిగా పరిశోధనలు తేల్చాయి. అయితే, ఏమీ తినకూడదు. కాఫీ లాంటి ద్రవ పదార్థాలు తాగకూడదు. అదే విధంగా రోజులో రెండోసారి బీపీ రీడింగ్ తీసుకోవడానికి నిద్రకు ముందు అనువైన సమయం గా నిర్ధారించారు. కాకపోతే రాత్రి భోజనం చేసిన రెండు గంటల తర్వాత తీసుకోవాలి. ఇది రోజులో మీ బీపీ ఎలా మారిందో తెలుసుకోవడానికి. మీ గుండె, రక్త నాళాల ఆరోగ్యం ఎలా ఉందో క్లారిటీ రావటానికి ఉపకరిస్తుంది. ఇక, బీపీ మిషన్లు రకరకాలు మోడల్స్ లో అందుబాటులోకి రావటంతో ఇంటి వద్దే రీడింగ్ తీసే వారి సంఖ్య పెరిగింది. దీంతో.. ఇంటి వద్ద ఉదయం.. సాయంత్రం వేళ రెండు సార్లు బీపీ నమోదు చేస్తే ఖచ్చితత్వం వస్తుంది. ఒకేసారి రెండు రీడింగులు తీసుకోవాలనుకుంటే మొదటి దాని తర్వాత మూడు నిమిషాలు గ్యాప్ ఇవ్వాలి. ఆ తర్వాత రెండిటినీ నమోదు చేసుకోవాలి. రెండిటి మధ్య తేడా ఎక్కువగా ఉంటే మూడోది అవసరమవుతుంది. ఆ తర్వాత మూడిటి సగటు లెక్కించాలి. బీపీ మిషన్ ఒకేదానిని వాడాలి. శరీరం ఒకే భంగిమలో ఈ రీడింగ్ నమోదు చేయాలి. అయితే, బీపీ ఉన్న వారు రోజు మాత్ర వైద్యుల సూచన మేరకు వినియోగం తప్పని సరి. బీపీ విషయంలో ఏ మాత్రం సొంత వైద్యం.. నిర్లక్ష్యం సరికాదు.

# మిలమిల మెరిసే తెల్లటి దంతాల కోసం బేకింగ్ సోడా వాడవచ్చా..

ఆహారపు అలవాట్లు, ధూమపానం, మద్యపానం తదితర కారణాల వల్ల ప్రజలు తరచుగా దంత సమస్యలతో బాధపడుతుంటారు. అందులో దంతాల పసుపురంగులో ఉండటం ఒకటి. ఇలాంటి సమస్య ఉన్నప్పుడు నలుగురిలో హాయిగా చిరునవ్వు నవ్వేందుకు సంశయిస్తుంటారు. బ్లీచింగ్ వంటి చికిత్సలు తీసుకున్నా కొన్నిసార్లు సమస్య తిరగబెడుతూ ఉంటుంది. కొంతమందేమో ప్రతిసారీ వైద్యుడి దగ్గరకు వెళ్లి జేబుకు చిల్లు




పెట్టుకోవడం ఎందుకని భావిస్తుంటారు. అందుకని మెరిసే దంతాల కోసం తెలిసిన చిట్కాలన్నీ ఫాలో అవుతుంటారు. ఈ మధ్య బేకింగ్ సోడాతో తెల్లటి దంతాలు ఖాయమంటూ కొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు నెట్టింట్లో సలహాలు ఇస్తున్నారు. ఇంతకీ, ఈ చిట్కా నిజంగా మన దంతాలను మెరిపిస్తుందా?బేకింగ్ సోడా (సోడియం బైకార్బోనేట్) అనేది తెల్లటి పొడి. దీనిని సాధారణంగా వంట కోసం, శుభ్రపరచడానికి ఉపయోగిస్తారు. నిజానికి వంటసోడా మన దంతాలపై ఉన్న పేరుకుపోయిన పాచిని శుభ్రం చేసేందుకు సమర్థంగా పనిచేస్తుంది. దంతాల శుభ్రత కోసం ఈ చిట్కా ఉపయోగించడంలో తప్పులేదు. కానీ, దీనిని చాలా పరిమిత పరిమాణంలో ఉపయోగించాలి. నెలకు ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే. ప్రతిరోజూ దీన్ని వాడటం చాలా హానికరం.బేకింగ్ సోడా దంతాలకు ఎందుకు హానికరం?బేకింగ్ సోడాతో నిరంతరం దంతాలను శుభ్రం చేసుకోవడం వల్ల చిగుళ్ల సున్నితమైన చర్మం దెబ్బతింటుందని డాక్టర్లు అంటున్నారు. చిగుళ్ళు బలహీనంగా మారడం వల్ల చిగుళ్ళు వాటి స్థానం నుండి కదలడం ప్రారంభిస్తాయి. దీనివల్ల దంతాలు విరిగిపోయే ప్రమాదం ఉంది. అదీగాక వంటసోడా దంతాలపై ఉండే ఎనామిల్‌ను దెబ్బతీస్తుంది. ఇది బేకింగ్ సోడా కారణంగా అరిగిపోయే ప్రమాదముంది. ఇలా జరిగితే గనక వేడి లేదా చల్లని ఆహారం తిన్నప్పుడు దంతాలు జివ్వుమంటాయి. నొప్పి సహా అనేక ఇతర సమస్యలు రావచ్చు.నోటి జూఊ స్థాయి క్షీణించడం బేకింగ్ సోడా ఒక ఆమ్ల పదార్థం. దీనిని రోజూ లేదా తరచూ వాడటం వల్ల నోటి సహజ ఆమ్ల-క్షార సమతుల్యత దెబ్బతింటుంది. జూఊ స్థాయిలో తేడాలు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలకు కారణమవుతాయి.సురక్షితమైన ప్రత్యామ్నాయాలు ఏమిటి?దంతవైద్యుడి సలహా ప్రకారమే టూత్‌పేస్ట్ ఎంచుకోండి.సంవత్సరానికి ఒకసారి ప్రొఫెషనల్ క్లీనింగ్ చేయించుకోండి.వేప, అకాసియా టూత్ బ్రష్ లేదా ఆయుర్వేద పేస్ట్ కూడా ఎంపిక చేసుకోవచ్చు.

# అన్నం వండడానికి ముందు బియ్యం కడగడం మంచిదేనా..

అన్నం వండడానికి ముందు బియ్యం కడుగుతారు. అయితే, అసలు బియ్యాన్ని ఎందుకు కడగాలి? దీని వెనుక సైంటిఫిక్ రీజన్ ఏమైనా ఉందా? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.. మనం తినే అన్నం అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది శక్తికి మంచి మూలం. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలు ఇందులో ఉంటాయి. అన్నం గంజి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. సాధారణంగా , అన్నం వండడానికి ముందు బియ్యాన్ని రెండు మూడు స్లారు కడుగుతారు. అయితే, అసలు బియ్యాన్ని ఎందుకు కడుగుతారు? దీని వెనుక సైంటిఫిక్ రీజన్ ఏమైనా ఉందా? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..మనం బియ్యంలో నీళ్లు పోసి బియ్యాన్ని ఒకటికి రెండు మూడు సార్లు బాగా కడుగుతూ ఉంటాము. మీరు కూడా మీ ఇంట్లో బియ్యాన్ని కడుగుతూ ఉంటారా.. అయితే, కచ్చితంగా మీరు ఈ ముఖ్య విషయాలను తెలుసుకోవాలి. అయితే, ఇలా బియ్యాన్ని కడగడం వెనక ఒక సైంటిఫిక్ రీజన్ ఉందని పరిశోధనలు చెబుతున్నాయి.అన్నం వండడానికి ముందు బియ్యాన్ని ఒకటికి రెండుసార్లు కడగాలి. ఎందుకంటే, బియ్యం మీద దుమ్ము ధూళి ఎక్కువగా ఉంటుంది. అలానే, బియ్యం మీద లోహపు పొడి కూడా ఉంటుందని, ఇది ఆరోగ్యానికి చాలా ప్రమాదమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇలా బియ్యాన్ని కడిగితే




90% వ్యర్థ పదార్థాలు తొలగిపోతాయని అంటున్నారు. కాబట్టి, కచ్చితంగా ఈ వ్యర్థ పదార్థాలను తొలగించడానికి అన్నం వండే ముందు బియ్యాన్ని కడగాలి. అయితే, బియ్యం కడగడం వలన రాగి ఐరన్ జింక్ వంటి పోషకాలు కూడా పోతాయి కాబట్టి.. బియ్యాన్ని.. మరీ ఎక్కువ సార్లు కడగడం మంచిది కాదు. కేవలం 1-2 సార్లు కడగడం ఆరోగ్యానికి మంచిది. అంతకుమించి కడిగితే అన్నం తిన్న ఆరోగ్య ప్రయోజనాలు ఉండవు.




# అతిపెద్ద డిజాస్టర్ మూవీ థగ్‌లైఫ్

## ఫెయిల్యూర్ ఆశించలేదు...క్షమించండి


## ప్రేక్షకులకు మణిరత్నం వినతి




భారీ అంచనాల మధ్య థియేటర్లలో అడుగుపెట్టిన అనేక పాన్ ఇండియా సినిమాలు, బాక్సాఫీస్ వద్ద చతికిలపడిన విషయం తెలిసిందే. వాటిలో అత్యంత విఫలమైన సినిమాగా కమల్ హాసన్, మణిరత్నం కాంబినేషన్‌లో వచ్చిన 'థగ్ లైఫ్' నిలిచింది. సుమారు రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద కేవలం పదుల కోట్ల వసూళ్లకే పరిమితమైంది. ఈ ఫెయిల్యూర్‌తో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు కలిపి రూ.150 కోట్లకు పైగా నష్టాలను ఎదుర్కొన్నారు. ఈ మూవీ జూన్ 5న ప్రపంచ వ్యాప్తంగా 4917 స్క్రీన్లలో విడుదల అయ్యింది. కమల్ హాసన్ అభిమానుల్లో భారీ హైప్ ఉన్నప్పటికీ, మొదటి రోజు వసూళ్లు కేవలం రూ.15.5 కోట్లు మాత్రమే వసూలు అయ్యాయి. ఇక కమల్ హాసన్ తన 70 ఏళ్ల వయసులోనూ శక్తివేల్ పాత్రలో అద్భుతంగా నటించారని విమర్శకులు ప్రశంసించాగా. శింబు కూడా యాక్టింగ్‌లో అస్సలు తగ్గలేదు. కానీ అతని పాత్రకు స్క్రీన్ టైమ్, డెప్త్ లేకపోవడంతో పూర్తిగా ప్రభావం చూపలేకపోయాడు. ఏ.ఆర్. రెహమాన్ మ్యూజిక్, రవి కె. చంద్రన్ సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ వంటి టెక్నికల్ యాస్పెక్ట్స్ ఉన్నా, స్టోరీలో బలం లేకపోవడం వాటన్నింటినీ వెనక్కి నెట్టింది. ఆరు రోజుల్లో సగానికి పైగా స్క్రీన్స్ తగ్గిపోయాయి. థియేటర్లలో ఈ సినిమా ఎనిమిది వారాలు ఆడాలని ప్లాన్ చేసినప్పటికీ, నాలుగు వారాల్లోనే ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కాబోతుంది. ముఖ్యంగా కర్ణాటకలో రిలీజ్ అవ్వకపోవడం మరో మైనస్. అలా మొత్తంగా 'థగ్ లైఫ్' బాక్సాఫీస్ ఫెయిల్యూర్ నిర్మాతలకు రూ.150 కోట్లకు పైగా నష్టాన్ని మిగిల్చింది. తన దర్శకత్వంలో వచ్చిన 'థగ్ లైఫ్'ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయిందని దర్శకుడు మణిరత్నం ఆవేదన చెందారు. ఈ విషయంలో ఆడియన్స్‌కు క్షమాపణలు చెప్పారు. ప్రేక్షకులు మరో క్లాసిక్‌ను ఆశించారని అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో 'థగ్ లైఫ్' మూవీ ఫెయిల్యూర్‌పై స్పందించారు. 'మా ఇద్దరి నుంచి మరో 'నాయకుడు'ను ఆశించిన వారికి నేను చెప్పగలిగేది ఒక్కటే. మమ్మల్ని క్షమించండి. ఆ సినిమా కంటే తక్కువ దాన్ని చేయడం మా ఉద్దేశం కాదు. అలాంటి ఆలోచన మాకెప్పుడూ లేదు. అలా ఎలా చేయాలనుకుంటాం. మేం పూర్తిగా భిన్నమైనదాన్ని అందించాలనుకున్నాం. ఎక్కువ అంచనా వేయడంతో మేం అనుకోని ఫలితాన్ని అందుకున్నాం. మేము అందించిన దానికంటే ఆడియన్స్ భిన్నంగా కోరుకున్నారని అర్థం చేసుకున్నా' అని మణిరత్నం అన్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'నాయకుడు' అప్పట్లో సంచలనం సృష్టించింది. దాదాపు 37 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో తెరకెక్కిన చిత్రమే 'థగ్ లైఫ్'. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.

# సితారే జమీన్ పర్..ఓ మంచి సినిమా

## ఎక్స్ వేదికగా మహేశ్‌బాబు ప్రశంసలు



ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'సితారే జమీన్ పర్' ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి ఈ అందరి హృదయాలను కదిలించేస్తోంది. ఇప్పటికే నెట్టింట ప్రశంసలు అందుకున్న ఈ సినిమాకు మహేశ్ బాబు కూడా ఫిదా అయ్యారు. ఎక్స్ వేదికగా దీనిపై పోస్ట్ పెట్టారు. 'అద్భుతమైన సినిమా. ఆమిర్ ఖాన్ ఇతర క్లాసిక్ సినిమాల్లాగానే 'సితారే జమీన్ పర్' కూడా మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది, చప్పట్లు కొట్టేలా చేస్తుంది. 'సితారే జమీన్ పర్' చూశాక కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారు' అంటూ చిత్రబృందాన్ని అభినందించారు. ఈనెల 20న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'సితారే జమీన్ పర్' సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ అందరి మనసులను దోచుకుంటోంది. విడుదలకు ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రదర్శనల్లోనే పలువురు ప్రముఖులు దీనిపై ప్రశంసలు కురిపించారు. క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్, బాలీవుడ్ హీరో షారుక్‌ఖాన్, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి దీనిపై ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా సమాజంలో మార్పు తీసుకురాగలదని అభిప్రాయం వ్యక్తంచేశారు. మానసిక దివ్యాంగులను ఎవరూ తక్కువ చేసి చూడకూడదనే సందేశాత్మక చిత్రమిదన్నారు. 'తారే జమీన్ పర్'కు సీక్వెల్‌గా వచ్చిన చిత్రమిది. మానసికంగా సవాళ్లు ఎదుర్కొంటున్న వాళ్లకు ఓ కోచ్ బాస్కెట్ బాల్ క్రీడలో శిక్షణ ఇచ్చి, వాళ్లను మేటి ఆటగాళ్లుగా తీర్చిదిద్దే ఇతివృత్తంగా రూపొందింది. ఆమిర్‌ఖాన్ ఇందులో కోచ్‌గా కనిపించి సినీప్రియులను ఆకట్టుకుంటున్నారు.


# ఓటిటికి నేను కూడా సిద్ధమే

## నాగ్ నాకు స్ఫూర్తి అంటూ చిరు కామెంట్స్





తాను కూడా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమేనంటూ అగ్ర కథానాయకుడు చిరంజీవి సంచలన ప్రకటన చేశారు. తాజాగా జరిగిన 'కుబేర' సక్సెస్ మీట్‌లో తన స్పీచ్‌తో అందరినీ ఉత్సాహపరిచిన ఆయన నాగార్జునపై ప్రశంసల వర్షం కురిపించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నాగ్ తనకు ఎన్నో విషయాల్లో స్ఫూర్తిన్నిస్తుంటారని చెప్పారు. 'నాగార్జున ఎన్నో విషయాల్లో నాలో స్ఫూర్తినింపుతుంటారు. ఆరోగ్యం, నడవడిక, ఆలోచనలు, స్థితప్రజ్ఞత.. ఇలా ఎన్నో విషయాలు ఆయనలో నాకు నచ్చుతాయి. ఏం జరిగినా ఎంతో ప్రశాంతంగా ఉంటాడు. నేను కూడా భవిష్యత్తులో ఏమైనా అవసరం వచ్చి ఓటీటీలో సినిమాలు చేయాల్సి వచ్చినా రెడీ.. దానికి ఇప్పటినుంచే మానసికంగా సిద్ధంగా ఉండాలి. ఈ విషయంలోనూ నాగార్జున తీసుకున్న నిర్ణయం నాకు స్ఫూర్తి. ఓకే అన్నాను కదా అని రేపు ఉదయాన్నే స్క్రిప్ట్‌లు తీసుకొని వచ్చేయకండి' అంటూ సరదాగా చెప్పారు చిరంజీవి. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్‌గా మారాయి. త్వరలోనే ఆయన్ను ఓటీటీలో కూడా చూడొచ్చని అభిమానులు భావిస్తున్నారు. ఇప్పటికే సీనియర్ హీరోలంతా ఏదోరకంగా ఓటీటీ ప్రేక్షకులకు దగ్గరైన విషయం తెలిసిందే. పలు కార్యక్రమాలకు బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ ఆకట్టుకుంటున్నారు. వెంకటేశ్ 'రానా నాయుడు'తో అలరించారు. ఇక చిరు కూడా ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్నారని గతేడాది వార్తలు వచ్చాయి. ఓటీటీలో తెరకెక్కే ప్రాజెక్ట్‌లకు కథే బలం. అందుకే బలమైన కథ కోసం వెతుకుతున్నారని.. కొంతమంది రచయితలకు చిరంజీవి తన వయసుకు తగిన బలమైన కథ రాయాలని సూచించినట్లు కూడా అప్పట్లో వార్తలు వచ్చాయి. తాజాగా ఈ ఓటీటీ కామెంట్స్‌పై మరోసారి ఈ విషయం తెర పైకి వచ్చింది.



# వరుస హిట్లతో దూసుకుపోతున్న రష్మిక

## కుబేరలో అద్భుత నటన అంటూ నాగ్, చిరుల పొగడ్తలు

నేషనల్ క్రష్ రష్మిక ఈ మధ్య వరుస హిట్స్ కొడుతూ గోల్డెన్ లెగ్‌గా మారింది. ఆమె ఇటీవలి కాలంలో నటించిన అన్ని చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. రీసెంట్‌గా వచ్చిన కుబేర చిత్రం కూడా పెద్ద విజయం సాధించింది. కుబేర చిత్రం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కగా, ఇందులో ధనుష్, రష్మిక, నాగార్జున ప్రధాన పాత్రలు పోషించారు. జూన్ 20న విడుదలైన ఈ చిత్రం మంచి విజయం సాధించింది. తమిళంలో కంటే తెలుగులోనే ఈ చిత్రం ఎక్కువగా ఆడేస్తోంది. తెలుగు, ఓవర్సీస్‌లో మాత్రం కుబేర దుమ్ముదులిపేస్తోంది. ఇప్పటికే అరవై కోట్లకు పైగా గ్రాస్ సాధించినట్టుగా సమాచారం.కుబేరా' చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకోవడంతో తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సక్సెస్‌మీట్‌కి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దర్శకుడు శేఖర్ కమ్ముల, నటులు నాగార్జున, ధనుష్‌లపై చిరంజీవి ప్రశంసల వర్షం కురిపించారు. అయితే ఈ ఈవెంట్‌లో రష్మిక మందన్నపై చిరంజీవి, నాగార్జున చేసిన కామెంట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాగార్జున మాట్లాడుతూ, 'శేఖర్ కమ్ముల ఇచ్చిన ఈ పాత్ర మొదట ఇబ్బందిగా అనిపించినా, నా పెర్ఫార్మెన్స్‌కి మంచి స్పందన రావడంతో చాలా సంతృప్తిగా ఉంది. ఆ క్రెడిట్ పూర్తిగా శేఖర్‌కే చెందుతుంది' అన్నారు. ఇక రష్మిక గురించి మాట్లాడుతూ.. ఆమెను అందరూ నేషనల్ క్రష్ అంటారు, ఇప్పటి నుండి నాకు క్రష్. క్షణక్షణంలో శ్రీదేవి ఎలా కనిపించారో, రష్మిక ఈ సినిమాలో అలా కనిపించింది అని వ్యాఖ్యానించారు. ఆయన మాటలపై రష్మిక ఎంతో సంతోషపడింది. ఇక మెగాస్టార్ చిరంజీవి కూడా రష్మికపై ప్రశంసలు కురిపిస్తూ ' నేను చెప్పాల్సింది నువ్వే చెప్పేశావ్ నాగ్. రష్మిక నేషనల్ క్రష్ మాత్రమే కాదు.. నా క్రష్ కూడా. నీ మొదటి సినిమా ఈవెంట్‌కి కూడా నేనే గెస్ట్‌గా వచ్చాను. అప్పటి నుంచి నీ అభినయాన్ని గమనిస్తున్నా . సినిమా సినిమాకి నీ ఇమేజ్ పెరుగుతూనే ఉంది. కుబేరా చిత్రంలో రష్మిక మొదట్లో మోసపోయే సీన్ చూస్తే నాలో సౌందర్యని గుర్తుకు తెచ్చింది. క్లైమాక్స్ ముందు చిన్న పిల్లాడిని చేతిలో పట్టుకున్నప్పుడు నీ యాక్టింగ్ అసాధారణంగా ఉంది. స్క్రీన్ మీద నువ్వు కనిపిస్తే నీ కళ్లకే అట్టిపడిపోతాం. నువ్వు కళ్లతోనే నటించగలవు. నువ్వు నేషనల్ క్రష్ కాదు? ఇంటర్నేషనల్ క్రష్' అంటూ చిరంజీవి రష్మికపై ప్రశంసలు కురిపించారు.



# ఈ ఆవు 10 లక్షలు



అనంతపురం, జూన్ 25, ఐదు వేలు కాదు.. పదివేలు కాదు.. ఓ ఆవు ఏకంగా లక్షల్లో పలికింది. అది కూడా 10 లక్షల రూపాయలు పలికింది. నిజంగా ఆశ్చర్యపోతున్నారు కదా.. ఇది ముమ్మాటికీ నిజం. ఆవు ఏంటి? అంత ధర పలకడం ఏంటి? అనేది కదా మీ ప్రశ్న. ఆ ఆవు చాలా ప్రత్యేకం. రెండు పూటలా ఎక్కువగా పాలిస్తుంది. అందుకే ఆ ఆవుకు అంతటి డిమాండ్. ఇంతకీ ఆ ఆవు ఎక్కడ ఉందంటే శ్రీ సత్య సాయి జిల్లాలోని పెనుగొండలో. అక్కడ అమిత్ కిసాన్ హెబ్బేవ్ గోశాల నిర్వహిస్తున్నారు. ఆయన యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం లక్ష్మాపురం లో ఉన్న భూమి రామిరెడ్డికి చెందిన ఫామ్ హౌస్ లో అరుదైన జాతి ఆవును కొనుగోలు చేశారు అమిత్ కిషన్.ఈ ఆవు భారీగా పాలు ఇస్తుంది. రోజుకు 16 లీటర్ల పాలు ఇస్తుందని చెబుతున్నారు. ఈ ఆవును యాదాద్రి జిల్లా నుంచి వాహనంలో పెనుగొండకు తీసుకొచ్చారు. రామిరెడ్డి నాలుగున్నర ఏళ్ల కిందట గుజరాత్ లోని రాజ్కోట్ నుంచి గిర్ జాతి ఆవులను రెండింటిని తెప్పించారు. యాదాద్రి జిల్లాలో గో శాలను ప్రారంభించారు. రెండు ఆవులతో ప్రారంభమైన ఆ గోశాలలో ఇప్పుడు 132 గిర్ ఆవులు ఉన్నాయి. ఈ జాతి ఆవులకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఆవుల చర్మం ఎరుపు రంగులో ఉంటుంది. కొన్ని ఆవులు నలుపు, తెలుపు, ఓల్డ్ కలర్ లలో కూడా ఉంటాయి. 400 కిలోల వరకు బరువు ఉంటుంది. ఈ ఆవుల చెవులు పొడవుగా ఉంటాయి. రోజుకు 10 నుంచి 20 లీటర్ల వరకు పాలు ఇస్తాయి. మరికొన్ని ఆవులైతే 28 లీటర్ల వరకు పాలు ఇస్తాయి.మరోవైపు ఈ పాలు చాలా శ్రేష్టమైనవన్నీ నిపుణులు చెబుతుంటారు. ఈ ఆవులు అత్యధిక ఉష్ణోగ్రతలను( కూడా తట్టుకుంటాయి. చాలావరకు సాధుస్వభావంతో ఉంటాయి. ఎక్కడి వాతావరణం అయినా తట్టుకోగలవు. అందుకే ఈ ఆవులకు ప్రపంచవ్యాప్తంగా ఎనలేని ఆదరణ ఉంది. ముఖ్యంగా మన రాష్ట్రంలో సంప్రదాయ పశు రైతులుకు ఈ ఆవులు ఎంతో శ్రేయస్కరమని నిపుణులు సూచిస్తున్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు సైతం ఈ ఆవుల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు.

## తిరుపతిలో చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు

తిరుపతి,తిరుపతిలో లింగ నిర్ధారణ పరీక్షలు గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్నాయి.ఓ ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ ఆధ్వర్యంలో స్టేహోమ్ లో చట్టవిరుద్ధమైన పనులు కొదరు ప్రైవేట్ డాక్టర్లు చేస్తున్నారు.. తిరుపతిలో కొత్తగా స్టే హోమ్ లో గుట్టు చప్పుడు కాకుండా లింగ నిర్ధారణ పరీక్షలు జరిపినట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే గర్భిణీలకు రహ స్యంగాలింగ నిర్ధారణ పరీక్షలు జరిపించారు. సమాచారం తెలిసి స్టేహోమ్ పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దాడి చేసారు. లింగ నిర్ధారణ పరీక్షకు వినియోగించే స్కానింగ్ పరికరాలను సీజ్ చేసారు. నిర్వాహకులను, ప్రైవేట్ ఆస్పత్రి సిబ్బందిపై పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకునే విచారిస్తున్నారు. తిరుపతి లోని స్కానింగ్ సెంటర్ లపై జిల్లా వైద్యఆరోగ్య శాఖఅధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు.

## మనస్థాపంతో భర్త ఆత్మహత్య

భీమడోలు భార్య పుట్టింటికి వెళ్ళిందని మనస్తాపం చెందిన భర్త తాను పని చేసే చోటే చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఈ ఘటన భీమడోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత షుగర్ ఫ్యాక్టరీలో జరిగింది. ఎస్ సాయిబాబు30 పాత షుగర్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీగా పనిచేస్తున్నాడు. ఇతనికి మహిళతో కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. పాత షుగర్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీగా పనిచేస్తున్న అతను మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 10 గంటల వరకు షిఫ్ట్ లో ఉన్నాడు. మంగళవారం రాత్రి 10 గంటలకు షిఫ్ట్ దిగవలసిన ఉండగా రిలీవర్కు అతను కనిపించలేదు . అతని కోసం వెతుకులాట ప్రారంభించగా ఫ్యాక్టరీలో ఉన్న చెరువు పక్కన దుస్తులు కనిపించడంతో చెరువులో వెతకగా బుధవారం మృతదేహం లభ్యమైంది.

## వివాహితపై బ్లేడ్ దాడి

భీమవరంవివాహితపై వ్యక్తి బ్లేడుతో దాడి చేసిన ఘటన భీమవరం పట్టణంలో బుధవారం చోటు చేసుకుంది.గతంలో వీరిద్దరూ కలిసి ఒకే చోట పనిచేసిన సమయంలో వీరి మధ్య పరిచయం ఏర్పడింది. బాధితురాలు నాగమణిపై హేమంత్ అనే వ్యక్తి దాడి చేశాడు. గతంలో వీరిద్దరూ కలిసి ఒకే చోట పనిచేసిన సమయంలో వీరి మధ్య పరిచయం ఏర్పడింది. నాగమణికి వివాహం జరిగింది హేమంత్ కు వివాహం జరిగింది.

## లారీ ఎక్కి నవ వధువు జంప్

బద్వేలు కడప జిల్లా దువ్వూరు మండలంలోని మురళి నగర్ గ్రామానికి చెందిన గురువు రెడ్డి కుమారుడు చంద్రఓబుల రెడ్డి కి పెళ్లి సంబంధం నిమిత్తం చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామానికి చెందిన మ్యారేజ్ ఆర్గనైజర్ కేశవరెడ్డి, గుంటూరు జిల్లా బాపట్లకు చెందిన షబీనా, విజయవాడకు చెందిన లక్ష్మీ, శాలిని, నందిగామకు చెందిన జానీ భాష లు కలిసి జ్యోతి రెడ్డి అనే నవ వధువుతో వివాహ నిశ్చయం చేసి, వరుడు తరపున రెండు లక్షల రూపాయలు ప్యాకేజీగా నిర్ణయించి, గుంటూరులోని పెద్దకాకాని గుడిలో వివాహం నిర్వహించారు.

# క్షయ(టిబి) వ్యాధి లేని భారతదేశం కు కృషి చేయండి

### .అడిషనల్ సెక్రటరీ నేషనల్ హెల్త్ మిషన్ శ్రీమతి ఆరాధన పట్నాయక్

కర్నూలు(విజయ సారథి):క్షయ (టిబి) వ్యాధి లేని భారతదేశము కొరకు కృషి చేయవలసిందిగా అడిషనల్ సెక్రటరీ నేషనల్ హెల్త్ మిషన్ శ్రీమతి ఆరాధన పట్నాయక్ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లను కోరారు.బుధవారం సాయంకాలం శ్రీమతి ఆరాధన పట్నాయక్ అడిషనల్ సెక్రటరీ నేషనల్ హెల్త్ మిషన్ వారి ద్వారా ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి టిబి ముక్త్ భారత్ కొరకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...దేశ వ్యాప్తంగా టిబి వ్యాధిని గుర్తించడానికి గాను ప్రచార వ్యూహం జూన్ రెండో తారీకు నుండి మొదలైనదని దీనిని 100 రోజులపాటు కొనసాగించి నిర్వహించడం చేయాలని ,అందులో భాగంగా మొదటి దశలోనే టిబి ఉండొచ్చు అన్న అనుమానం వచ్చినవారికి వెంటనే సరైన మందులు అందజేయాలని , అలాగే పోర్టబుల్ ఎక్స్రే మిషన్ మరియు న్యూక్లి ఆసిడ్ అప్లికేషన్ టెస్ట్ ( నాట్ ) ద్వారా పరీక్షలు నిర్వహించి టిబి ని గుర్తించిన వెంటనే వారికి ఆరు నెలల పాటు మందులు మరియు మంచి పోషకాహారం నిక్షయ పోషణ యోజన ద్వారా అందజేయాలని కోరారు. టిబి వ్యాధి ముందస్తు గుర్తింపుకొరకు ప్రజలను , స్వచ్ఛంద సంస్థలను విద్యార్థులను మరియు 23 ప్రభుత్వ విభాగాలను చైతన్యపరిచి మైనింగ్ ప్రాంతాలు, పట్టణ మురికివాడలు, గిరిజన ప్రాంతాలు, నిర్మాణ స్థలాలు మొదలైన వాటిపై దృష్టి పెట్టి వ్యాధి ఉన్న వ్యక్తులను గుర్తించాలని వారి వల్ల ఇతరులకు వ్యాధి సోకకుండా వారికి పరిశుభ్రత పై అవగాహన కల్పించి వారు ఎల్లప్పుడూ మాస్క్ ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచి పోషక ఆహారం నిశ్చయ పోషణ యోజన ద్వారా అందించే చర్యలు మరియు మందులు అందించే చర్యలు తీసుకోవాలని కోరారు.టిబి తో పాటు మధుమేహం,లివర్ ,కిడ్నీ వ్యాధి, హెచ్ఐవి మరియు ఏ ఇతర వ్యాధితో బాధపడుతున్న వారిని ఆసుపత్రిలో చేర్పించి వారికి ప్రత్యేకమైన చికిత్స అందజేయాలని తెలియజేశారు. జిల్లా స్థాయి కాల్ సెంటర్ ద్వారా చికిత్స పూర్తయిన తర్వాత 2 సంవత్సరాల పాటు టిబి చరిత్ర ఉన్న వారందరినీ ఫాలో-అప్ చేయాలని కోరారు. టిబి వ్యాధి మరణాలను తగ్గించడానికి పోషకాహారము మరియు మందులు అందించి వ్యాధి నివారణకు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లాలో ఉన్న దాదాపు 2500 మంది టిబి వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ మరియు సరియైన మందులు అందజేసే చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ శాంతికళ ను ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీర పాండ్యన్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న వారికి సర్టిఫికెట్ మరియు ప్రజా ప్రతినిధులతో సన్మాన కార్యక్రమాలు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచనలు చేశారు.

## డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించడమే లక్ష్యంగా పనిచేయాలి

### ఈనెల 26న ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో అవగాహన ర్యాలీ

### :జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల(విజయ సారథి):నంద్యాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించడంలో అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాతో కలిసి సంబంధిత అధికారులతో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమ నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 26న ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో ప్రజలందరిలో చైతన్యం తీసుకువచ్చేలా అవగాహన ర్యాలీ నిర్వహించాలన్నారు. స్థానిక ఎస్పీజీ గ్రౌండ్ నుంచి సంజీవనగర్ గేటు వరకు వెళ్లి తిరిగి ఎస్పిజి గ్రౌండ్ వద్దకు ర్యాలీ చేరుకునేలా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ర్యాలీ అనంతరం పాల్గొన్న వారందరితో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ఈ ర్యాలీలో కలెక్టర్, ఎస్పీ, పోలీస్ శాఖ, ఎక్సైజ్, వైద్యారోగ్య, ఐసిడిఎస్, ఎడ్యుకేషన్, మున్సిపల్ కమిషనర్లు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులు పాల్గొంటారన్నారు. అలాగే జిల్లా లోని డివిజన్ మరియు మున్సిపాలిటీలలో కూడా అవగాహన ర్యాలీ నిర్వహించాలని సూచించారు. ఈ ర్యాలీ విజయవంతానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆలయప్రాంగణములోనివీరభద్రస్వామికి విశేష పూజలు



శ్రీశైలం(విజయ సారథి):లోకకల్యాణం కోసం దేవస్థానం బుధవారం సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది.ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## పార్టీ విధి విధానాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లండి

### వైసీపీ నేతలకు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచన.

### తాడేపల్లిలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ను కలిసిన వైసిపి నేతలు జిట్టా నగేష్ యాదవ్,నారాయణ నాయక్ లు.

తుగ్గలి:వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధి విధాలనాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లాలని వైసీపీ అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ కు, మాజీ జెడ్పిటిసి రాష్ట్ర వైసీపీ ఎస్టీ విభాగపు జోనల్ అధ్యక్షులు నారాయణ నాయక్ లకు సూచించారు.వైసీపీ అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిను తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో జిట్టా నగేష్ యాదవ్,నారాయణ నాయక్ లు కలిశారు.ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జిట్టా నగేష్ యాదవ్ ను నారాయణ నాయక్ లను ఆప్యాయంగా పలుకరించారు.నియోజకవర్గములో రాజకీయ పరిస్థితులు,ఇటీవల నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి ఆరా తీశారు.మన పార్టీ విధి విధానాలను నియోజకవర్గముతో పాటు జిల్లా,రాష్ట్ర వ్యాప్తంగా తీసుకెళ్లాలని అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు.అలాగే అధికార పార్టీ చేస్తున్న దురాఘతాలను కూడా ఎప్పటికప్పుడు ఎండగుడుతూ ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు.పార్టీ క్యాడర్ కి ఎప్పటికప్పుడు ధైర్యాన్నిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జగన్ మోహన్ రెడ్డి తో భేటి అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో పార్టీ కార్యక్రమాలు భవిష్యత్లో మరింత చురుగ్గా సాగుతాయన్నారు.జగన్ మోహన్ రెడ్డి పర్యటనలను,అలాగే వైసీపీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రభుత్వం అడ్డుకోవాలని చూస్తోందని వీటిని ఏమాత్రం లెక్క చేసే పరిస్థితి ఉండదన్నారు.తాము ప్రజల కోసం పని చేస్తున్నామని ప్రజలకు నష్టం కల్గించే పనులు చేస్తే పోరాటం తప్పదన్నారు. కార్యకర్తలకు చిన్న ఇబ్బంది కలిగిన అధినేత జగన్ వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి నేరుగా స్పందిస్తున్నారన్నారు.భవిష్యత్ లో తమ పార్టీ కార్యక్రమాలు మరింత విస్తృతంగా ఉంటాయని వారు స్పష్టం చేశారు.

## పెద్దాపురం మరిడమ్మ జాతర ప్రారంభించిన ఎమ్మెల్యే చినరాజప్ప



కాకినాడ(విజయ సారథి):కాకినాడ జిల్లా పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ తల్లి తీర్థ మహోత్సవాలుప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఆషాడ మాసం సందర్భంగా మరిడమ్మ అమ్మవారి జాతరను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప జాగరణ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి ప్రారంభించారు.ఈ తీర్థ మహోత్సవాలుముప్పై ఏడు రోజుల పాటు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. మరిడమ్మ తల్లి దర్శనం చేసుకునేందుకు ఈ జిల్లా నుండి కాకుండాఉభయ తెలుగు రాష్ట్రాల నుండి అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తుల తరలివస్తారని వారికోసం కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## బిజెపి నాయకుడురాజబాబు కుటుంబాన్ని పరామర్శించిన పత్తిపాడుఎమ్మెల్యే సత్య ప్రభ



కాకినాడ(విజయ సారథి):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచిగ్రామానికి చెందిన రాజబాబుఇటీవల వమ్మింగ్ రోడ్డు ప్రమాదంలో మరణించిన బిజెపి సీనియర్ నాయకులు , బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు అయిన గున్నా బత్తుల రాజబాబు కుటుంబ సభ్యులను బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే సత్య ప్రభ పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,ధైర్యం చెప్పి, ఆర్థిక సహాయం చేశారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవతావాది, మంచి నాయకుడు అయిన గున్నా బత్తుల రాజబాబు మరణం దురదృష్టకరమని, రోడ్డు ప్రమాదంలో వారు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధనిపించిందని అన్నారు. ఎన్డీఏకూటమి లో ఉత్సాహంగా పనిచేసేవారని, కల్మషం లేని వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు ఆమె వెంట ఉన్నారు.

## కర్నూలు బ్యాంక్ చోరీలో ఇంటిదొంగలు

కర్నూలు, జూన్ 25, చాలా మంది లక్కీ భాస్కర్ సినిమా చూసే ఉంటారు. అందులో హీరో ఓ బ్యాంక్లో పనిచేస్తూ.. తన అవసరాల కోసం బ్యాంక్లో డబ్బును అడ్డదారిలో తీసుకెళ్లి, తన అవసరాలును తీర్చుకొని.. మళ్లీ తీసుకొచ్చి బ్యాంక్లో పెట్టేస్తాడు. ఇలాంటి స్కామ్లు సినిమాల్లోనే కాదు.. రియాల్గా కూడా చాలా జరుగుతున్నాయి. అందుకు నంద్యాల జిల్లా ఆత్మకూరు డివిజన్ పరిధిలోని కేంద్ర సహకార బ్యాంకు ప్రత్యక్ష ఉదాహరణ. ఉద్యోగులు అధికారులు ఎవరికి తోచినంత వారు బ్యాంకు డబ్బులు మాయం చేస్తున్నారు. జరిగిన విషయం గోప్యంగా ఉంచుతారు. అంతా పూర్తి చేసుకుని సస్పెండ్ చేసిన తర్వాత బయటకు చెబుతున్నారు. అసలు ఏం జరుగుతుందో కూడా ఎవరికీ అర్థం కావడం లేదు. తాజాగా కొత్తపల్లి మండలం నాగంపల్లి సొసైటీ సీఈవో కోటేశ్వరరావు సస్పెండ్ అయ్యారు. అంతకు ముందు కూడా ఇలాగే జరిగింది.రైతులు పెద్ద ఎత్తున కోట్ల రూపాయల్లో ఈ బ్యాంకులో డిపాజిట్లు చేశారు. అదేవిధంగా మరికొందరు రైతులు పంటల సాగు కోసం రుణాలు తీసుకున్నారు. ఒక్క ఉమ్మడి కర్నూలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో రూ.3 వేల కోట్ల టర్నవర్ ఉందంటే ఆ బ్యాంక్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అంత పెద్ద ఎత్తున రైతులతో మమేకమైన బ్యాంకులో లక్షలకు లక్షలు మాయమవుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం అవుతుంది.ఆత్మకూరు కేంద్ర సహకార బ్యాంకులో గత డిసెంబర్లో రూ.90 లక్షల నగదు నిధులు మాయం అయ్యాయి. క్యాషియర్ అల్తాఫ్ హుస్సేన్, అసిస్టెంట్ మేనేజర్ రంగయ్య లను విధుల నుంచి తొలగించారు. వారి నుంచి రికవరీ రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది రైతులు మరిచిపోక ముందే కొత్తపల్లి మండలం నాగంపల్లి సొసైటీ బ్యాంకులో రైతుల ఖాతాల నుంచి రూ.40 లక్షలు దారి మళ్లించి సీఈవో కోటేశ్వరరావు సొంతానికి వాడుకున్నారు.

# బదిలీలలను అత్యంత పారదర్శకంగా నిర్వహించండి.

## స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాడుగుల రాజేష్

కర్నూలు(విజయ సారథి):ప్రస్తుతం గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులకు జరుగుతున్న బదిలీలలో ఎలాంటి అవినీతి కి తావు లేకుండా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం (361/2020) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాడుగుల రాజేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల సీనియారిటీ జాబితా లను ఇప్పటి వరకు కూడా విడుదల చేయకపోవడం దారుణం అని వాపోయారు. అన్ని జిల్లాలలో ఒకటి లేదా రెండు రోజుల్లో అన్ని శాఖలకు చెందిన సీనియారిటీ లిస్ట్ లను విడుదల చేయాలని కోరారు.వార్డు సచివాలయం ఉద్యోగులకు సొంత మండలం లేదా మున్సిపాలిటీ లో విధులు నిర్వహించేలా కల్పించిన వెసులుబాటును గ్రామ సచివాలయం ఉద్యోగులకు కూడా కల్పించాలని , గ్రామ సచివాలయం ఉద్యోగులు సొంత మండలం లో విధులు నిర్వహించే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మాజీ ముఖ్యమంత్రిని కలిసిన... రాఘవేంద్ర నాయుడు వాల్మీకి



తాడేపల్లి(విజయ సారథి):మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు రాచగొల్ల రమేష్ యాదవ్ తో కలిసి మాజీ ముఖ్యమంత్రి మరియ వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన వైస్సార్సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర నాయుడు వాల్మీకి ఈ సందర్భంగా పలు విషయాలను ఆయన దృష్టికి తీసుక పోవడం జరిగింది ముఖ్యంగా జిల్లా బీసీ విభాగం చేపట్టిన కార్యక్రామలు, అలాగే భవిషత్ లో రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం జిల్లా పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జిల్లా బీసీ విభాగాం ఎలా పనిచేస్తుందో విధి విధానాల గురించి వివరిస్తూ కర్నూలు జిల్లా బీసీ విభాగం బీసీల గొంతుకై ప్రశ్నిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రథమ వరుసలో ఉండే విదంగా కృషి చేస్తానని తెలిపారు. జననేత జగన్మోహన్ రెడ్డి భుజం తట్టి మిలాంటి వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మోస పూరిత హామిల పైన ప్రజల పక్షాన పోరాడాలని రానున్న రోజులు మనవే ఖచ్చితంగా అందరికి మంచి జరుగుతుందని జగనన్న అన్నారని తెలిపారు.

# బొల్లి మచ్చలు అంటు వ్యాధి కాదు !




కడప(విజయ సారథి):బొల్లి మచ్చలు అనేవి ఒకరినుండి ఒకరికి సంక్రమించే అంటూ వ్యాధి కాదని జిజిహెచ్ (రిమ్స్) డెర్మటాలజి విభాగాధిపతి డాక్టర్ పెంచలయ్య పేర్కొన్నారు.ప్రపంచ విటిలిగో డే (బొల్లి మచ్చ దినోత్సవం) సందర్భంగా బుధవారం కడప జిజిహెచ్ లోని చర్మ వ్యాధుల (డెర్మటాలజీ) విభాగంలో సంబంధిత హెచ్.ఓ.డి. డా. పెంచలయ్య ఆధ్వర్యంలో.. బొల్లి మచ్చలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొల్లి మచ్చలు అనేవి ఒకరినుండి ఇంకొకరికి సంక్రమించే జబ్బు కాదని, వంశపారపర్యంగా కూడా వచ్చే వ్యాధి రాదని, వివాహానికి బొల్లి వ్యాధి ఎలాంటి అడ్డుకాదని వివరించారు. బొల్లి మచ్చల వలన ఒక వ్యక్తి శారీరక, మానసిక సౌరర్థ్యంపై ఎలాంటి ప్రభావం ఉంటోబోదన్నారు. వ్యాధి ప్రారంభ దశలోనే చర్మవ్యాధుల నిపుణుల పర్యవేక్షణలో వైద్యం చేయించుకోవాలని సూచించారు. కావట్టి తెల్ల మచ్చలు, బొల్లితో ఉన్న వారి పట్ల వివక్షతను చూపకుండా.. సమాజంలో అందరితో సమానంగా ఆధరించాలన్నారు. వారిని అందరితో కలివిడిగా ఉండేలా మానసిక ధైర్యాన్నిచ్చి చికిత్స చేయించేందుకు సహకరించాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో డెర్మటాలజీ విభాగం వైద్యులు డా. సుభాషీణి, డా. నరోత్తమరెడ్డి, డా. విజయ కుమారి, డా.షాలిని, పిజి వైద్యులు, మిగతా వైదులు తదితరులు పాల్గొని ప్రజాల్లో అవగాహన పెంపొందించారు.

# విద్య పట్ల ఆసక్తి ఉన్న వారికి ఓపెన్ స్కూల్ చక్కని సువర్ణ అవకాశం

## పది మరియు ఇంటర్మీడియట్ కోర్సులకు జూలై 30వ తేది వరకు ఆన్లైన్ దరఖాస్తుకు అవకాశం

## ఆలస్య రుసుముతో ఆగస్టు 1 నుండి 15 వరకు దరఖాస్తు చేయవచ్చు

## జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్

నంద్యాల(విజయ సారథి):విద్య పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు, ఉద్యోగులు, గృహిణులు ఓపెన్ స్కూల్ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యావంతులు కావాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం దూర విద్యా విధానంలో 10 మరియు ఇంటర్మీడియట్ కోర్సులను విజయవంతంగా నిర్వహిస్తోందన్నారు. ఈ విద్యాపీఠం జారీ చేసే సర్టిఫికెట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందియుండి, ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాలు పొందుటకు అర్హత కలిగి ఉంటుందన్నారు. పది మరియు ఇంటర్మీడియట్ దూరవిద్య నిమిత్తం ఈనెల 12 నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నారని, జూలై 30 చివరి తేదీలోగా వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఆలస్య రుసుము రూ.200/-లతో ఆగస్టు 1 నుండి 15వ తేది వరకు కూడా ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించవచ్చునన్నారు. పదవ తరగతిలో నమోదు చేసుకోవడానికి ఎటువంటి విద్యార్హత అవసరం లేదని 14సం.లు పైబడి చదవడం, వ్రాయడం వస్తే సరిపోతుందన్నారు. ఇంటర్మీడియట్ కు మాత్రం పదవ తరగతి పాస్లేదా ఫెయిల్ అయిన వారు అర్హులన్నారు. ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలకు కలిపి ఒకే సారి పరీక్షలు నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు జిల్లాలోని వివిధ మండలాల్లో 25 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారు అన్ని పోటీ పరీక్షలు వ్రాయడానికి అర్హులని తెలిపారు. రెగ్యులర్ విధానంలో పాఠశాల, కళాశాలకు వెళ్లడానికి ఇబ్బంది పడేవారు సెలవు రోజుల్లో, ఆదివారాల తరగతులు నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యార్థుల సౌలభ్యం కోసం ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ మాధ్యమాల్లో పరీక్షలు వ్రాసే అవకాశం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలు, మైనార్టీ, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు రాయితీ పొందే అవకాశం ఉందన్నారు. చదువు మధ్యలో ఆపేసిన వారికి ఇదొక సువర్ణ అవకాశం అని ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు.పోలీసు శాఖ, ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, తహశీల్దార్లు, విఆర్ఓలు, మెప్మా, డిఆర్డిఏ, ఐసిడిఎస్, డ్వామా, వైద్య శాఖలు క్రింద స్థాయి సిబ్బందితో పాటు విద్య పట్ల ఉత్సుకత ఉన్న వారికి అవగాహన కల్పించాలన్నారు. వయోజన విద్యా శాఖ వాలంటీర్ల ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రధాన కూడళ్ల వద్ద ఓపెన్ స్కూల్ కు సంబంధించి బ్యానర్స్, పోస్టర్లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు డిఆర్ఓ సూచించారు. అదే విధంగా అన్ని అసంఘటిత రంగ కార్మికులు మరియు వారి కుటుంబాలతో కలిసి నమోదును ప్రోత్సహించాలని కార్మిక శాఖ అధికారిని, పాఠశాలలో



డ్రాపౌట్లను గుర్తించి, వారిని ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల వైపు ప్రోత్సహించేలా పాఠశాల యాజమాన్యం, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లతో అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష అధికారులు సమన్వయం చేసుకోవాలని డిఆర్వో పేర్కొన్నారు.ఈ సమావేశంలో డిఈఓ జనార్ధన్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి లక్ష్యం మేరకు లబ్ధి చేకూర్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

## ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం(విజయ సారథి):షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి లక్ష్యం మేరకు లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాంఘిక / గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖర్చు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన పథకాల లబ్ధి పూర్తిగా అందించాలని, ఇందులో ఎప్పటికప్పుడు పురోగతి ఉండాలన్నారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో గత ఆర్థిక సంవత్సరంలో ఎంత లక్ష్యం ఇచ్చారు, ఈ ఏడాది కూడా అదే లక్ష్యాన్ని నిర్దేశించాలని, దానిని సాధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సాయిల్ హెల్త్ కార్డులను ఎస్సీ లబ్ధిదారులకు లక్ష్యం మేరకు ఇవ్వాలని, స్త్రీ నిధి కింద మహిళలకు రుణాలు అందజేయాలన్నారు. ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద అన్ని పథకాలను అమలు చేసి దేశస్థాయిలో జిల్లా మొదటి స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎంఈజిపి రుణాలకు సంబంధించి యూనియన్ బ్యాంక్ పరిధిలో సక్రమంగా మంజూరు చేయడం లేదని పలు ఫిర్యాదులు వస్తున్నాయని, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రుణాలు మంజూరయ్యేలా జీఎం డిఐసి మానిటర్ చేయాలన్నారు. జిల్లాకు కేటాయించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ లను పూర్తి స్థాయిలో వచ్చేలా చూసి లబ్ధిదారులకు అందించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేటాయించిన లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూర్చాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, జడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిసిఓ అరుణకుమారి, ఐసిడిఎస్ పిడి నాగమణి, సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్



పిడి శైలజ, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, మెప్మా పిడి విశ్వజ్యోతి, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపీఎంఐపి పీడీ రఘునాథరెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఐసిడిఎస్ పిడీ నాగమణి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, డిపిఓ నాగరాజు నాయుడు, డివిఈవో వెంకటరమణ నాయక్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై తక్షణమే పరిష్కారం, ఉదయం ప్రజాదర్బార్

## :ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం(విజయ సారథి):నియోజకవర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తెస్తే సమస్య



పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు.బుధవారం విశాఖ ఏ కాలనీ పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. శ్రీకాకుళం, గార శ్రీకాకుళ పట్టణంలోని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రజా దర్బార్ కు అధిక సంఖ్యలో ప్రజల వచ్చి సమస్యలపై వినతలు అందజేశారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిఐపిఆర్ఓ



నంద్యాల(విజయ సారథి): జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి(డిఐపిఆర్ఓ) గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం బుధవారం కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన డిఐపిఆర్ఓకు కలెక్టరు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తూ సమాచార శాఖ ప్రతిష్ట పెంచేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# ఉడిపిలోని శ్రీ శిరూర్ మఠం పీఠాధిపతి హెచ్.హెచ్.శ్రీవేదవర్ధన తీర్థ స్వామీజీ శ్రీ క్షేత్ర మంత్రాలయ సందర్శన

మంత్రాలయం(విజయ సారథి):ఉడిపిలోని శ్రీ శిరూర్ మఠం పీఠాధిపతి హెచ్.హెచ్.శ్రీవేదవర్ధన తీర్థ స్వామిజీ బుధవారం శ్రీ క్షేత్ర మంత్రాలయాన్ని సందర్శించారు. శ్రీ రాఘవేంద్రస్వామి మఠం అధికారులు, పండితులు స్వామివారికి సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.శ్రీ వేదవర్ధన తీర్థ స్వామిజీ శ్రీ మంచాలమ్మ దేవి, శ్రీ రాఘవేంద్ర స్వామిగలవారు, శ్రీ వదీంద్ర తీర్థుల పవిత్ర దర్శనం చేసుకొని ఆయా గర్భాలయాల్లో మంగళారతి సమర్పించారు.అనంతరం పండిత కేసరి, మహామహోపాధ్యాయ శ్రీ రాజా ఎస్.గిరియాచార్యులు శ్రీ స్వామిజీని శ్రీ మఠ సంప్రదాయాల ప్రకారం ఘనంగా సత్కరించారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com